

అఖిల

అఖిలభారత పత్రిక

డిశంబరు 2012

విషయసూచిక


శ్రీఅరబిందో ఈ సత్యాన్ని బోధించడానికి భూమి మీదకి వచ్చారు.

"ఈ ప్రకృతిలో జీవపరిణామం ఊర్ధ్వముఖంగా వికసిస్తూ, వస్తుంది. అది రాతి నుండి మొక్కగా, మొక్కనుండి జంతువుగా, జంతువునుండి మనిషిగా ఊర్ధ్వగతిలో పరిణమించింది. ఇప్పటికీ మనిషే ఊర్ధ్వగమనమనే శిఖరానికి ఆఖరి మెట్టు అని, అతడే ఈ ఊర్ధ్వగమనంలో అంతిమ మజిలీ అని పరిగణించు కొన్నాడు. భూమిమీద తనకు పైన మరే ఉన్నతుడూ లేదా ఉన్నత సృష్టి లేదని నమ్ముతూ దానినే రూఢి చేసుకొన్నాడు. అలా పొర బడ్డాడు. నిజానికి అతడి భౌతిక స్వభావం దృష్ట్యా చూస్తే ఇంకా చాలావరకు జంతువు. కాని ఆలోచిస్తున్న, మాట్లాడుతున్న జంతువు. అతడిలో ఇప్పటికీ ఒక మృగమూ దాని అలవాట్లు, స్వాభావిక లక్షణాలే వున్నాయి. నిస్సందేహంగా ఇదిగో ఇట్లాంటి అసంపూర్ణమైన పరిణామ ఫలితానికి సంతృప్తి పడదు ప్రకృతి. ఈ ప్రకృతి ఒక ఉన్నత జీవిని తననుండి బయటకు తీసుకురావ డానికి పరిశ్రమిస్తుంది. ఆ జీవి ఎలా వుంటాడంటే ఈ మనిషి జంతువుకి ఎలానో, ఆ జీవి మనిషికి అలా అవుతాడు. ఆ జీవి బాహ్యరూపంలో మనిషిని పోలివున్నా అతడి చైతన్యం మాత్రం ఈ మనస్సుకూ, ఈ మనస్సు బానిసగా ఉన్న అజ్ఞానానికి అందనంత సుదూరంగా, ఉన్నతంగా ఎదిగి ఉంటుంది.

శ్రీఅరవిందో ఇదిగో ఈ సత్యాన్ని ప్రబోధించడంకోసమే... ఈ భువిపై అవత రించారు. ఆయనిలా చెబుతున్నారు" మనిషి మానసిక చైతన్యంలో జీవిస్తూ రూపాం తరం చెందే జీవి మాత్రమే. కాని నూతన చైతన్యాన్ని, నిజమైన చైతన్యాన్ని సంపాదించుకోగల అవకాశం, సంభావ్యత మనిషికి వుండటంవలన జీవితాన్ని పూర్తి సామరస్యంతో, అత్యుత్తమంగా, సుందరంగా, ఆనందంగా, పరిపూర్ణమైన చైతన్యాన్ని, వ్యక్త పరుస్తూ, సమర్థవంతంగా జీవించగలడు. శ్రీఅరవిందో ఈ భూమిపై జీవించినంతకాలం, తమ సమయాన్నంతా ఈసత్య చైతన్యాన్ని తమలో (ఈ పదార్థంలో, ఈ పృథ్వీచేతనలో) ప్రతిష్టించేందుకే వెచ్చించారు. దానినే ఆయన 'అతిమానసం'అని పిలిచారు. ఆయన సన్నిధిలోవున్న వారందరికీ ఆ చైతన్యాన్ని గ్రహించేందుకు తోడ్పడ్డారు.

మూలం: శ్రీమాత

అనువాదం: హర్షవర్ధన్



దైవమందు విశ్వాసం సడలనీయరాదు

అసురశక్తిదాడి ఎంత బలవత్తరమైనదైనా మనస్సు స్థాయిని తప్పనివ్వ కుండా జాగ్రత్తపడడం అత్యంత ఆవశ్యకం. ఇది కుదరవలెనంటే భగవంతుని యందు విశ్వాసం సడలనీయరాదు. 'భగవంతుడున్నాడు. ఎట్టి విషమ పరీక్షలు వచ్చినా నేనాయనను చేరుకొని తీరుతాను' అనెడి విశ్వాసమే సకలమునూ సమదృష్టితో చూడడానికి నీకు తోడ్పడుతుంది.

దైవానుగ్రహం

సాధకుని సంఘర్షణలన్నింటికీ వెనుక దైవానుగ్రహం ఉండనేవున్నది. సర్వమూ సిద్ధమైనప్పుడది హఠాత్తుగాగాని క్రమాధిక ప్రాబల్యముతోగాని ప్రకటమై అతని చిక్కులను పరిష్కరిస్తుంది. వెలుగుకొరకై అతి తీవ్రాకాంక్ష సాధకునిలో బయలుదేరడం అట్టి ప్రకటన సమయమాసన్న మైనదనుటకు బాహ్యసూచనయే.

శ్రీఅరవిందులు

శ్రీ అరవిందవాణి

జంతువు అనే సజీవ ప్రయోగశాలలో, విశ్వప్రకృతి మానవుడుని తయారుచేసింది అన్నారు. ఎవరి సచేతన సహకారంతో, ఆమె అతీత మానవుని, దేవుని, తయారుచేయ సంకల్పిస్తున్నదో ఆ మనిషియే, స్వయంగా ఒక చింతనశీల సజీవ ప్రయోగశాల. లేదా భగవంతుడిని తయారుచేయు ప్రయోగశాల అని చెప్పగూడదా?

దీనర్థం మన ఆత్మ వైభవంలోనికి, పరిణామ దశల ద్వారా మనం అధికాధికంగా యెదిగేంతవరకూ అభివృద్ధి చెందడం అన్నమాట. పుట్టుకలన్నీ పురోగమనాత్మకమైన ఆత్మాన్వేషణ, ఆత్మ సంసిద్ధికొరకుగల ఒక ఆలంబన.

జ్ఞానంలో, శక్తిలో, ఆనందంలో, ప్రేమ, ఏకత్వంలో, అనంతప్రకాశం, ఆధ్యాత్మిక అస్తిత్వపు ఆనందంవైపు అధికారంవైపు యెదగడానికి, సార్వత్రికమైనది నివసించే, విశ్వాతీతమైన దానిలోనికి సంపూర్ణంగా తెరచుకొనేంతవరకూ మన ప్రస్తుత పరిమితీకరణకులోనైన ఆత్మ, సదా తననుతానధిగమించేందుకు ఆ విశ్వాతీతమైన దానిపైననే మన సమస్త పురోగమనాత్మక పరిణామ సృష్టి అంతా ఆధారపడేందుకు, ఇప్పుడు యేది అంధకారావృతమై పడివున్నదో, లేదా సగమే పరిణమించి విశ్వప్రకృతిలో పని చేస్తున్నదో అది సంపూర్ణంగా పరిణమించాలి. అదే సంపూర్ణ పరిణామం అనిపించుకొంటుంది.

*

విశ్వపదార్థంలో తనకు తానుగా అంతర్వలనమై పోయి, సమ్మతించని ద్రవ్యరాశిలో తనను తాను అభివ్యక్తం చేసుకొనడానికి శ్రమిస్తున్న పరమాత్మ శక్తికి సంబంధించిన పరిణామ వికాసంలోని ఒకదశ, ఒకదైవఘటన ఈ సమస్త జీవనం.

*

మానవుడొక మార్పు చెందుతుండే జీవి. అతడే పరిణామంలోని చిట్టచివరి జీవికాదు. భూమి పరిణామంలో మానవునినుండి అతీతమానవునివైపు తదుపరి అడుగువేస్తున్నది. యాతనామయమైన, పరిమితమైన మానవజాతి ఆకాంక్షించే, మానవ ఉనికికి సంబంధించిన భవిష్యత్తు ముక్తికి కీలకం అందులో వుంది. అదే మన మానవ అంతరాంతర పరమాత్మ శక్తి యొక్కతక్షణ ఉద్దేశ్యమూ, విశ్వప్రకృతి యొక్క ప్రక్రియలోని తార్కికత కూడా. కనుక అది అనివార్యం.

బంధింపబడిన, అస్పష్టజ్ఞానంకల, ప్రమాదకరమూ, అపరిపూర్ణ జీవనమూ అయిన జీవన పరిస్థితులమధ్య ఉన్న జీవిస్తున్న మనస్సు మానవుడు. కాని అతని దేహం అపరిపూర్ణం అయినప్పటికీ సచేతనమైనదే.

అతీత మానవుడంటే తన స్వభావపు అత్యున్నత ఉచ్ఛస్థితికి యెగ్రబాకినవాడు కాదు. మానవ ఔన్నత్యంరీత్యా, జ్ఞానంరీత్యా శక్తిరీత్యా, తెలివితేటలపరంగా, కార్యదక్షతపరంగా, శీలపరంగా ప్రజ్ఞాపరంగా, సంకల్పపరంగా, సాధుశీలతపరంగా తన సహజ ఉచ్ఛస్థితికి యెగ బ్రాకినవాడు కాదు అతీత మానవుడంటే. అతిమనస్సు, మానసిక మానవునికిఅతని పరిమితులకు ఆవలగానున్నమరేదో. మానవ స్వభావానికి యుక్తమైన అత్యున్నత చేతనకంటే ఎంతో మహత్తరమైన చేతన అది.

*


దివ్యసత్యం వెలుగు, దివ్యశక్తి, దివ్యానందాలను దివ్యసత్యంక్రియాశీలమైన నిశ్చితత్వాలను క్రిందికి తీసుకురావడంద్వారా జీవితాన్ని రూపాంతరీకరించడం నా యోగలక్ష్యం. ప్రపంచాన్ని నిరాకరించే సన్యాసయోగం కాదు,ఇది దివ్య జీవనయోగం.

*

ప్రపంచంనుండి, జీవితంనుండి నిష్క్రమించి స్వర్గంలోనికో, లేదా నిర్వాణస్థితికో చేరుకోవడంకాదు నాయోగలక్ష్యం. జీవిత పరివర్తనాన్ని,ఈ ఉనికియొక్క పరివర్తనాన్ని, అదికూడా ఏదో అప్రధానమైనదిగా లేక యాదాలాప సంఘటనగా గాక ఒక అసమానమైన కేంద్రీయ లక్ష్యంగా ఆ పరివర్తనను ఈ యోగంకాంక్షిస్తుంది.

...కాంక్షిస్తున్న లక్ష్యం వ్యక్తిగత దైవ సాక్షాత్కారాన్ని వ్యక్తికోసం సాధించుకోవడం గాదు. ఇచటగల మొత్తం పృధ్వీచేతనకోసం దేన్నో సాధించాలి. ఇదీ నా యోగలక్ష్యం.

గొప్పదీ కష్టతరమైనదీ అయిన మన కృషి లక్ష్యం, రెండుశక్తుల పరస్పర సహాయ సహకారాలవల్ల సఫలమౌతుంది. క్రిందినుండి ఆవాహనచేసే సుస్థిరమైన అవిరామ ఆకాంక్ష పైనుండి బదులు పలికే ఒక మహోన్నత దైవకృపా కటాక్షం. కాని మహోన్నత దైవకృపాకటాక్షం, దివ్యవెలుగు, దివ్యసత్యం ఉన్నచోట మాత్రమే పనిచేస్తుంది. అనృతం, అవిద్య దానిపై విధించే షరతులకు లోబడి అది పనిచేయదు. ఎందుచేతనంటే అది అనృతపు అభ్యర్థనలకు తల యొగ్గితే, తన కార్యానికి తానే విఘాతం కలిగించుకున్నదౌతుంది. దివ్యవెలుగు, దివ్యసత్యం అత్యున్నత దివ్య



స్త్రీని మానవ వ్యక్తిగా చూచే దృష్టి

స్త్రీని స్త్రీ యనే దృష్టితో గాక మానవవ్యక్తి అనే దృష్టితో చూడనేర్చుకోవాలి. ఇది చాలా కష్టమైన పనే. దీనికి కొంత శిక్షణ కావాలి. ఏలనంటే మనస్సు ఈ దృష్టినలవరచు కొన్నా ప్రాణమయ ప్రకృతిని నమ్మడానికి వీలు లేదు. కానరాకుండానో, హఠాత్తుగానో అది కామసంబంధమైన వినిమయంపట్ల తన పక్షపాతాన్ని ప్రదర్శించవచ్చు.

స్త్రీలతో మెలగుటకు ఉండదగు లక్షణాలు

ప్రాణకోశపు అధోవిభాగములో విశుద్ధత, దృఢత్వము, హృదయములో విశాలత, ఈ లక్షణాలు ఇతరులతో, ముఖ్యంగా స్త్రీలతో మెలిగేటప్పుడు ఉండటం శ్రేయస్కరం. ఇవి ఎప్పుడూ నీలో ఉన్నట్లయితే కామం ఒకపట్టాన నీలోకి తొంగిచూడనేరదు.

శ్రీఅరవిందులు

క్రియాశక్తి దిగివచ్చేందుకు తప్పనిసరి.

అత్యంత మహోన్నతమైన అతిమానస క్రియాశక్తి, మాత్రమే పైనుండి దిగివస్తూ, క్రిందినుండి తెరచుకొంటూవస్తూ, భౌతిక విశ్వప్రకృతిని విజయవంతంగా తనవశం చేసుకొని, దాని యిబ్బందులను తుదముట్టిస్తుంది.... ... ఒక సంపూర్ణ త్రికరణశుద్ధి గల సమర్పణ ఉండితీరాలి. దైవశక్తికై, కేవలం దైవశక్తికైన ఆత్మోన్మీలనం తప్పక జరగాలి. దిగివస్తున్న దివ్యసత్యాన్ని మాత్రమే కోరుకునే ఒక సుస్థిర సమగ్ర ఆకాంక్ష ఉండితీరాలి. ప్రకృతిని ఇంకా శాసిస్తూనే ఉన్న మానసిక, ప్రాణిక , భౌతిక, మహా శక్తుల ఆకారాలు ఇంకా సాగిస్తున్న పెత్తనాన్ని నిరంతరం సమగ్రంగా తిరస్కరించే ఒక తిరస్కృతి సదా వుండాలి.

అనువాదం: కె.వి.రావు

శ్రీఅరవిందులనుద్దేశించి శ్రీమాతపలుకులు

నిరంతరంగా కొనసాగే ఈ సృష్టి పరిణామంలో తదుపరి జరుగబోయే అధికతర పరిపూర్ణతా సంసిద్ధిని ప్రకటించి, ఆ పరిణామానికి అగ్రగామిగా నిలబడేదే ప్రతి అవతారమూ.

అయినప్పటికీ మనషులకు ఎల్లప్పుడూ భవిష్యత్తు అవతారమునకు వ్యతిరేకంగా పూర్వ అవతారము నే దైవ సమానంచేసే ధోరిణి ఉన్నది.

మరల ఇప్పుడు శ్రీఅరవిందులు ప్రపంచానికి భవిష్యసాక్షాత్కారమును తెలియ జేయడానికి వచ్చారు; ఇప్పుడు కూడా ఆయన సందేశాన్ని ఇంతకుముందు అవతారములను ఎదుర్కొన్న వ్యతిరేకతయే ఎదుర్కొంటున్నది.

కాని ఆయన బహిర్గతం చేసిన సత్యమును భవిష్యత్తు తప్పక నిరూపిస్తుంది, ఆయన మహా కార్యం తప్పక నెరవేరుతుంది.

*

శ్రీఅరవిందులు భూమిమీదకు ఒక బోధ కోసమో లేక ఒక తెగకు పోటీగా మరొక తెగను లేదా బోధనలను అందించడానికో రాలేదు, కాని, గతాన్ని ఏవిధంగా దాటిపోవాలి అనేదానికి దారిచూపించడానికీ, జరిగితీరబోయేదీ, తప్పనిసరియైన

భవితవ్యమూ అయినదానికి నిర్దుష్టమైన మార్గాన్ని వెల్లడి చేసి చూపడానికీ యేతెంచారు.

*

శ్రీఅరవిందుల బోధనలను అనేక ఆధ్యాత్మిక బోధనలలో ఒకదానిగా తలచడంలోనే అసలైన దోషం ఉంది. అంతేకాక ఇక్కడ ఇప్పుడు జరుగుతున్నపని దైవకార్యాల అనేక పార్శ్వాలలో ఒకదానిగా తలచడంలోనే అసలైన దోషం వుంది.

ఇది నీ ప్రాథమిక స్థితిని దోష భూయిష్ఠం చేసింది, అదే అన్ని ఇబ్బందులకూ, గందరగోళాలకూ కారణమైంది. ఈ తప్పును నీ మనస్సులో నీ వైఖరిలో సరిదిద్దుకుంటే, అప్పుడు మిగతా ఇబ్బందులన్నీ మాయమైపోతాయి.

ప్రపంచ చరిత్రలో శ్రీఅరవిందులు ప్రాతినిధ్యం వహిస్తున్నది బోధనలకే కాదనీ, దివ్యజ్ఞానం అందించడానికి కూడా మాత్రమే కాదనీ, అది పరాత్పరంనుండి సరాసరి వచ్చిన ఒక నిశ్చయాత్మకమైన కర్మ అని నీవు తప్పక అవగతం చేసుకోవాలి.

నేను కేవలం వారి కార్యాన్ని సఫలం చేసే ప్రయత్నంలో ఉన్నాను.

*

శ్రీఅరవిందులు స్వీకరించిన పరివర్తన అనే బృహత్తరకార్యం చివరకు విజయవంతంగా పర్యవసించి తీరుతుందనే విషయంలో ఒక్కక్షణం కూడా ఊగిసలాట కూడదు. ఎందువల్లనంటే అది జరగబోయే యథార్థం. మనం ఏ పనినైతే చేస్తున్నామో దాని సాఫల్యతయందు ఈషణ్మాత్రమైనా సందేహంలేదు.... రూపాంతరీకరణ జరిగితీరుతుంది. దాని నేదీ ఆపలేదు. సర్వశక్తిమంతుని శాసనానికి ఏదీ విఘాతం కలిగించలేదు. అపనమ్మకాలనూ, బలహీనతలనూ వదిలివేసెయ్యి. సుదీర్ఘమైన యుద్ధం అంతిమంగా, చిరస్థాయిగా ఉండిపోయే గెలుపుగా మారిపోయే ఆ మహత్తరదినం కోసం కొంతకాలంపాటు ఓరిమి వహించి ఉండటానికి తీర్మానించుకో.

శ్రీఅరవిందులు భూతకాలానికీ, గతచరిత్రకూ సంబంధించినవారుకాదు.

శ్రీఅరవిందులు, తనదైన సాక్షాత్కారంకోసం ముందుకు సాగిపోతున్న భవిష్యత్తు.

మనిషి నిన్నటి సృష్టి.

శ్రీఅరవిందులు రేపటి సృష్టిని అతిమానస జీవి రాకను ప్రకటించవచ్చారు.

మూలం: శ్రీమాత

అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ

అవతారం అంతర్లీల

అవతారం బాహ్యజీవన సంఘటనలు, స్వీయచరిత్ర, చారిత్రక అంశాలు ముఖ్యమని, ఆధునికులు పట్టుపట్టడం పెద్ద తప్పు అని నా కనిపిస్తుంది. ఆయనతోపాటు వచ్చిన లేదా ఆయన కర్మ, ఆయన ఉనికి మూలంగా క్రిందికి కొనితేబడిన ఆధ్యాత్మిక మహా సత్యం మహాశక్తి, మహాప్రభావం ఇవీ ముఖ్యం.

అవతారం ఏం చేసిందో, బాహ్య దృష్టికి అతనేమిటో (అదే స్వీయచరిత్ర, చారిత్రాంశాల సంవిధానం) అవి ముఖ్యం కాదు. ఇది మొదటి అంశం. కాని అతను లోలోపల ఏమిటి, అంతరంగంలోపల ఏం సాధించాడన్నది ముఖ్యాంశం. అదే అతని బాహ్య జీవనానికి విలువ ఇస్తుంది. అంతర్జీవితమే బాహ్య జీవనానికి శక్తి నిస్తుంది. ఆధ్యాత్మిక ద్రష్ట అంతర్జీవితం బహువిశాలమైనది. పూర్ణ శోభితమైనది. పరిపుష్టమైనది. విశిష్టమైన విషయాలు అంతులేకుండా సాగుతుంటాయి. ఒక చరిత్ర కారుడు వాటిని అన్నింటినీ ఇతరులకు అందివ్వలేడు. అవతారమూర్తి సిద్ధిపొందిన వాటికి బాహ్య జీవనం ప్రతీకగా నిలుస్తుంది. లోలోపల ఉన్న దివ్యత్వం చలనానికి వ్యక్తరూపంగా అంతర్జీవితం వుంటుందని చెప్పవచ్చును.

శ్రీకృష్ణ భగవానుని లీలలు, కథలు ఆయన దివ్యకార్యాలకు అనుగుణంగా వున్నవా కావా అని కాని, మనుష్యుల దృష్టిలో గతంలోనూ, వర్తమానంలోనూ శ్రీకృష్ణుని దైవత్వానికి సంకేతాలా అని విచారించవలసిన పనిలేదు.

బుద్ధుని పరిత్యాగం, మారుని వలలో పడకుండా తప్పించుకోవడం, బోధి వృక్షంనీడలో జ్ఞాన సిద్ధిని పొందడం ఇవన్నీ అటువంటి ప్రతీకలే. జీసస్ కన్యకు జన్మించడం, శిలువవేయడం వంటివి అటువంటి ప్రతీకలు. చారిత్రాత్మక సంఘటనలను వ్రాయనప్పటికీ అవి వాటి విశిష్టత దృష్ట్యా నిజమేనని చెప్పవలసి వస్తుంది. జీసస్, బుద్ధుని బాహ్యజీవన సంఘటనలు ఇతరుల (అవతారాలు) జీవితంలో జరిగినవాటి కన్నా ఎక్కువేమీకాదు. మరి ఆధ్యాత్మిక ప్రపంచంలో బుద్ధునికి, జీసస్ కు అత్యున్నత స్థానం ఇచ్చిన దేమిటి? బాహ్యజీవన సంఘటనకన్న, వారి ప్రబోధాలకన్న మరేదో వాటినుండి అభివ్యక్తమైంది. మనం విచారణచేస్తే చారిత్రక ఆధారాలు వాటి గూర్చి మౌనం దాల్చాయి. కాని ముఖ్యంగా భావించేది అదే.

ఒక మనిషి మాటలు, నిజాలు, కార్యాలు ముఖ్యమని భౌతికమనస్సు భావిస్తుంది.

అతనిలోని ఆధ్యాత్మిక పరిణామాలే ముఖ్యమని అంతర్మనస్సు భావిస్తుంది. కేవలం మానసిక ప్రబోధాలుగా మాత్రమే కాకుండా ఆధ్యాత్మికదశలు, సంఘటనలు తన జీవితాలలో జరిగినవాటిని ఇతరులలో సంభవంచేయడం గమనిస్తే బుద్ధుని, జీసస్ ప్రబోధాలు ఆధ్యాత్మికంగా వాస్తవమనే భావించాలి.

ఈ సత్యాన్ని దుర్వినియోగం చేయవచ్చు, దుష్టవ్యాఖ్యానం చేయవచ్చునన్నది నీ ప్రశ్న సారాంశం. కాని ప్రతి ఆధ్యాత్మిక సత్యం తప్పుదారిలో అనుసరిస్తే అలాగే దుర్వినియోగం అవుతుంది. తప్పుదారిలోనే సత్యాన్ని స్వీకరించి, అసత్యం లోకి అడుగు పెట్టడమంటే మానవ మస్తిష్కానికి మహాయిష్టం. ఈ విషయాలు గూర్చి అవి ప్రకటనలు మానసిక ప్రకటనలు మాత్రమే. అవి వ్యాఖ్యానించే మనస్సు దయాధర్మాలపై ఆధారపడి ఉంటాయి. సత్యాలనుండి ఆ ప్రకటనలు రాలేదు. మనస్సు అన్వయంవల్ల వచ్చాయి. కాబట్టి ప్రతి ప్రకటనలోపభూయిష్టమే. లోపం ప్రకటనలో ఉండదు. ఆ ప్రకటన సరియైనదే. కాని తమ అహంకారానికి వశులైన అజ్ఞాన మనస్సులు, స్వీయ సంతృప్తి మనస్సులు అటువంటి అప్రభ్రంశాలను సృష్టిస్తాయి. అది అసలు పరమాత్మ ప్రవచనం ఔనా కాదా అని చూడకుండా తమ స్వీయాత్మప్రవచనం చేయడం కద్దు. గురువు జ్ఞానాన్ని గాలికి వదిలి, తమ స్వీయ అజ్ఞానాన్ని — నిజానికి అది అహంకారమే— వ్యక్తం చేయడం పరిపాటి అయింది.

*

రూపాన్ని బట్టి గురువులు చెప్పే ప్రవచనాన్ని శిష్యులు నిర్ణయిస్తారు. బయటివారు రూపాలను బట్టి గురువుల ప్రవచన రీతిని నిర్ణయిస్తారు.

మూలం: శ్రీమాత

అనువాదం: కె. యజ్ఞన్న

భువన రూపాలలో భగవల్లీల

భగవంతుడ్ని, భగవంతుని చర్యను మనసుద్వారా అర్థం చేసుకో కూడదు. నీలో నిజమైన దివ్యచైతన్యం పూర్ణవికాసంద్వారా మాత్రమే అర్థం చేసుకోవాలి.

నీ జ్ఞాన సిద్ధిని బట్టి, నీలో మరింత మహనీయచైతన్యం ప్రభవించడం బట్టి, చేతన వికాసం బట్టి నువ్వు భగవంతుని భువనమారు రూపాలలో సైతం ఆయన్ని ఆయన చర్యను అర్థం చేసుకోవచ్చును.

*

భగవంతుని విధానం ప్రయోజనాలను పరిమితమైన మానవ హేతువు అంచనావేసి న్యాయ నిర్ణయం చేయలేదు. భగవంతుని మార్గం అనంతం కాని మరుగుజ్జు మానవునిలో ఒక అనంతం వ్యవహరించదు.

స్పష్టమైన మానవ సంపర్కం ద్వారా మనుష్యుల చర్యలు సాగుతుంటాయి. వారు మనస్సుతో సర్వాన్ని చూసి, సర్వకార్యాలు సాగిస్తుంటారు. వారికి మానవ పరిపూర్ణత్వం మాత్రమే కావాలి. భగవత్ తత్త్వాన్ని అభివ్యక్తీకరించే విషయంలో, మామూలు మానవ సంబంధమైన పనులను సాధారణ పరిపూర్ణరీతిలో నిర్వహించడం అని పొరపాటుపడుతూ తప్పులు చేయకుండా, ఓటమిని, వైఫల్యాన్ని పొందకుండా, అసాధారణమైన వ్యాపారం నిర్వహించడం రాజకీయ కార్యకలాపాలు జరపడం, కళాత్మక, నిర్దుష్టమైన జ్ఞాపకశక్తిని ప్రదర్శించడం అని అనుకుంటారు లేదా ఉపవాసాలు, మేకులపై నిద్రించడం, మేకులను తినడంవంటి మానవాతీత విషయాలు గూర్చిచెప్పుకుంటారు. దైవాన్ని అభివ్యక్తీకరించడానికీ వాటికీ సంబంధంలేదు. ఈ మానవ అభిప్రాయాలన్నీ తప్పు. ఊర్ధ్వంగా సత్య చైతన్యమనే మరో చేతననుసరించి భగవంతుడు క్రింది లీల సాగిస్తుంటాడు. లీల ఆవశ్యకతనుబట్టి భగవంతుని కార్యరూపం వుంటుంది. అదిలా ఉండాలి, అదిలా ఉండకూడదన్న మానవ అభిప్రాయాలబట్టి భగవంతుడు పనిచేయడు. దీనిని ముందు అందరు తెలుసుకోవాలి. లేకపోతే భగవంతుని అవతరణ గూర్చి ఏమీ అర్థం కాదు.

*

అవతారతత్త్వానికి రెండు పార్శ్వాలుంటాయి. ఒకటి; దివ్యచైతన్యం, రెండు; ఉపాధి మూర్తిమత్వ ము. దివ్యచైతన్యం సర్వశక్తిమయం. ప్రకృతినియమాలకు లోబడి

ప్రకృతిలో ఉపాధిమూర్తిమత్వంగా దివ్యచేతన రూపు దిద్దుకొంటుంది. (తనలో నుండే ఆవిర్భవింపజేస్తుంది)

లీల నియమాలకు అనుగుణంగా దివ్యచేతన ఈ మూర్తిమత్వాన్ని వాడుకొంటుంది. ఒక్కొక్కసారి లీల నియమాలను మారుస్తూవుంటుంది. ఈ అవతారప్రక్రియ క్షణకాల అద్భుతమైతే, నాకు దానివల్ల ఉపయోగం లేదు. ప్రకృతి సర్వశక్తిమయ భగవానుని సంవిధానం (ఏర్పాటు) లో విడదీయలేని ముఖ్య అంతర్భాగం అయితే, దానిని (అవతారతత్త్వాన్ని) నేను అర్థం చేసుకొని ఆమోదించగలను.

*

ఒక ఉన్నతతర చైతన్యానికి కాంతిమార్గం తెరవడానికి అవతారం వస్తుందని నేను చెప్పాను. మానవులలో ఎవరూ దానిని అనుసరించలేకపోతే, అవతారంపై (జీసస్, కృష్ణుడు, బుద్ధుడు లాంటి అవతార భావన) మన భావన తప్పైనా కావాలి లేదా అవతారం జీవితం, చర్యలు నిరర్థకమైనా కావాలి. అనుసరించే దారిలేదు, అనుసరించే అవసరంలేదు. అవతారం అనుభవించిన పోరాటాలు, బాధలు ఉత్త అబద్ధాలు, అభూత కల్పనలు భగవంతునికి ప్రాతినిధ్యం వహించే అవతారానికి పోరాటం అవకాశం లేదు. అని 'X' అంటాడు. అటువంటి భావనతో అవతారతత్త్వం భావనే శుద్ధ అసంబద్ధ ప్రహసనం అవుతుంది. అప్పుడు ఆ తత్త్వంలో హేతువు లేదు, అవసరంలేదు, అర్థంలేదు.

భగవంతుడు సర్వశక్తివంతుడు కాబట్టి భూమిమీద అవతరించకుండానే మనుష్యుల్ని ఉద్ధరించవచ్చు. మానవాళి తరపున వారి బాధల్ని తాను మోయడానికి సన్నద్ధం వ్యక్తం చేయడం ప్రపంచ సంవిధానంలో భాగమైతే ఆ అవతారతత్త్వానికి అర్థంవుంటుంది.

*

అవతారం దైవమా! లేక మానవుడా! అనే భావననుకూడా మనసే సంక్లిష్టం చేసింది. మానవునిలో దైవం ఉంది. తన అత్యున్నత ఆకాంక్షలను, లక్షణాలను అధిగమించి, సఫలీకృతం చేసినపుడు ఆ మానవత దైవంగా మారుతుంది. నీ నిరాశామయ మనస్తత్వం అదే అర్థం చేసుకోలేకపోతోంది.

భగవంతుడు అవరోహించినపుడు మానవాళి బాధల భారాన్ని దాటిపోవడానికే వాటిని స్వీకరిస్తాడు. భగవంతుడుగా ఎలా మారాలో మానవుడై పుట్టి దేవుడు ప్రబోధిస్తాడు.

ఒక దివ్య సాన్నిధ్యంలో, దివ్యశక్తి లోపల లేకుండా అవతారం బలహీనుడైతే దానిని సాధించలేడు. స్వీకరించడానికి సిద్ధంగా వున్న వారిలో తనశక్తిని ప్రవేశపెట్టడానికి తాను (ఆధ్యాత్మికంగా) బలవంతుడై ఉండాలి. అందుచేత అతనిలో ద్వివిధలక్షణాలు ఉంటాయి. బాహ్యానికి మానవుడిగా, ఆంతరంగికంగా భగవానునిగా ఉంటాడు. దీనివల్ల అవతారతత్త్వం అర్థంకాని ప్రహేళిక అని నువ్వు భావిస్తున్నావు. నువ్వు మానవ పార్శ్వాన్ని మాత్రమే చూసి, బాహ్యనేత్రంతోచూస్తూ, ఇంకేమీ చూడడానికి ఒప్పుకోకపోతే, నీకు మానవ మాత్రుడుగానే కనిపిస్తాడు. దైవం కొరకు చూస్తే దైవమే కనిపిస్తుంది.

*

భగవంతుడు పృథ్వీభారాన్ని ఉద్ధరించాలని సంకల్పించినప్పుడు, ఎటువంటి నటన, మాయలు లేకుండా ఆ భారాన్ని పూర్తిగా నిజాయితీతో స్వీకరిస్తాడు. బాహ్యమైన తొడుగులనుండి బయటపడేది ఆయనలో రహస్యంగా వుంటే, ఇతరులలో రహస్యంగా ఉన్నదే సారభూతంగా, మరింత అధికంగా ఆయనలో ఉంటుంది. దానిని మేలు కొల్పడానికే ఆయనవున్నది....

ఆధ్యాత్మిక మార్గంలో నడిచేందుకుద్దేశించబడిన అందరికోసం చైత్యపురుషుడు ఒకే విధంగా పని చేయడం జరుగుతుంది. ఆ మార్గంలో వెళ్ళడానికి మనుష్యులు అసాధారణ ప్రజ్ఞావంతులు కానక్కరలేదు. గొప్పవారే ఆధ్యాత్మికవేత్తలు కాగలరన్న వాదనను నొక్కి వక్కాణించడం ఇదే నువ్వు చేసే పొరపాటు.

మూలం: శ్రీఅరవిందులు

అనువాదం: కె.యజ్ఞన్న

దశావతారములు — పరిణామగాధ

సృష్టి పరిణామంతో సంబంధం లేకపోతే, అవతారానికి స్వల్ప అర్థమే ఉండేది. హిందూ దశావతారాల పరంపరే, సృష్టిపరిణామగాధ. మొదటిది— మత్స్యఅవతారం. తరువాత ఉభయచరజంతువు— నీటిలో భూమిపైకూడా సంచరించేది. తరువాత భూమిపై మాత్రమే నివసించే జంతువు. తరువాత, నరసింహావతారం— నరునికి జంతువునకు వారధిగా. ఆ తరువాత మనిషి— మరుగుజ్జుగా— పొట్టి, అభివృద్ధి చెందనివాడు. భౌతికమానవుడు— కాని తనలో దైవత్వాన్ని పొదవుకొని, సృష్టి అస్తిత్వాన్ని తన ఆధీనంలో ఉంచుకొన్న భౌతికం. తరువాత, రాజసిక, సాత్విక, నిర్గుణ అవ తారాలు. ప్రాణిక, రాజసికాలనుండి, సాత్విక గుణ మానసిక మానవునిగా, తరువాత ఇంకా అధిమానస అతీత మానవునిగా మానవాభివృద్ధిని నడిపించేవి వచ్చాయి. కృష్ణుడు, బుద్ధుడు కల్కి అవతారాలు వచ్చాయి. అవి అతిమానవాభివృద్ధి చివరి 3 దశలైన ఆద్యాత్మిక అభివృద్ధిని వర్ణిస్తాయి. కృష్ణుడు, అధిమానస సంభావ్యతకు తలుపు తెరుస్తాడు. బుద్ధుడు, అత్యున్నతముక్తికై ఆవలకు దూసుకు పోయేందుకు ప్రయత్నిస్తాడు. కాని ఈ ముక్తి ఇంకనూ అభావాత్మకమే; ఎందుకంటే, అది సృష్టి పరిణామాన్ని సద్భావాత్మకంగా పూర్తి చేసేందుకు భూమికి తిరిగి రావడంలేదు. వ్యతిరేకించే అసురశక్తులను నాశనంచేసి, దైవరాజ్యాన్ని భూమికి తేవడంద్వారా కల్కి దీనిని సరిచేయాలి. ఈ పురోగతి కొట్టొచ్చినట్లు, తప్పుపట్టలేనిరీతి స్పష్టంగా కన్పిస్తోంది.

అవతారజన్మలమధ్య వచ్చేజన్మల విషయంలో ఇది తప్పకుండా జ్ఞాపకముంచుకోవాలి — కృష్ణుడు చెప్తాడు, కొద్దిపాటి సర్వోత్తమ జన్మలగూర్చి మాత్రమే కాకుండా; అనేక గత జన్మల గురించి రెండవది — తానే దైవమని తనకు తాను చెప్పుకున్నప్పుడు, తనను వర్ణించుకుంటాడు — ఒక విభూతిగా వృష్ణులయందు వాసుదేవునిగా, అందుచే ఊహించవచ్చు — అతడు అనేక జన్మలలో తన అధికతర దివ్య చైతన్యాన్ని మరుగుపర్చి, ఒక విభూతిగా అభివ్యక్తమయ్యాడుఅని. అవతారప్రయోజనం ముందుకు నడిపించడం. గొప్పపరిణామ సంధిదశలలో, దైవం అవతారంలాగా కన్పిస్తాడని, పరిణామంలో తక్కువ ప్రాధాన్యత గల సంధి దశలలో విభూతిగా కన్పిస్తాడని మనం సమ్మతించడం తప్పక సహేతుకమే.

మూలం: శ్రీఅరవిందులు

ప్రశ్న: దేనిని అత్యధికంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం, నాకున్నది? దేనిని అత్యధికంగా విడిచిపెట్టాల్సిన అవసరం, నాకున్నది?

జవాబు: అభివృద్ధి చెయ్యి, నిజాయితీని. (అంటే, దైవమార్గాన్ని అంటిపెట్టుకొనుట) సంపూర్ణంగా (మనసా, వాచా, కర్మణా, దేహేంద్రియబుద్ధులతో సహా)

నీ సాధనలో ఏది ముఖ్యమంటే, నిజాయితీ ప్రతివిషయంలో. అది ఉంటే, తప్పులు సరిదిద్దుకోవచ్చు; ఎక్కడైనా, ఏమాత్రమైనా కపటముంటే, అది వెంటనే లాగివేస్తుంది, దిగువకు, నీ సాధనను. కాని ఏ విషయంలోనైనా స్థిరమైన నిజాయితీ ఉన్నదా, లేదా, ఆ మార్గంనుండి పతనమవుతున్నావా – అనే విషయం – దానిని నీలో నువ్వు చూసుకోడం, ఆత్మ పరిశీలన చేసుకోవడం – తప్పనిసరిగా నేర్చుకోవాలి నువ్వు. దాని కొరకు నీలో నిజమైన స్థిరమైన ఇచ్ఛ ఉంటే – దానిని చూసే శక్తి నీకు వస్తుంది.

*

ప్రారంభించేటప్పుడు – తప్పక చెప్పబడాలి ఇది – నిజాయితీ క్రమంగా పురోగమించేది. పురోగమిస్తూ సత్తా అభివృద్ధి చెందేటప్పుడు – విశ్వం క్రమంగా వ్యక్తం అవుతూ వికాసం పొందినట్లు – నిజాయితీకూడ, క్రమంగా, అంతులేకుండా, తనని తాను పరిపక్వం చేసుకోవాలి. అభివృద్ధి క్రమంలో ప్రతి నిలుపుదల మార్చేస్తుంది, – నిన్నటి నిజాయితీని – రేపటి కపటంగా. పరిపక్వ నిజాయితీగా ఉండాలంటే, ఇది తప్పనిసరి – దేనిపైనా మక్కువ లేకుండుట – ఏకోర్కె, ఆకర్షణ, వ్యతిరేకత, సానుభూతి, పగ, అంటిపెట్టుకొనుట, వికర్షణపై మక్కువ లేకుండుట, ప్రతిఒక్కరికి తప్పనిసరిగా ఉండాలి. సంపూర్ణ సమైక్య, దృష్టి, వస్తువులపై, ఈ దృష్టిలో ప్రతీది దాని సముచిత స్థానంలో ఉంటుంది. అన్నిటిపై ఒకే రకమైన దృష్టి – సత్యదృష్టి – ఉంటుంది. మానవులకు ఈ ప్రణాళిక సహజంగానే, అత్యంత కష్టసాధ్యం. అతడు (సాధకుడు) తననితాను దివ్యీకరించుకోవాలని నిర్ణయించుకుంటేనే తప్ప, ఇంచుమించుగా ఇది – ద్వంద్వాలనుండి విముక్తి చెందడం – అసాధ్యంగా కన్పిస్తుంది.

అనువాదం: ఎస్. వై. సోమయాజులు



మా ప్రభువు యొక్క ఆచ్ఛాదమా! ఇవియే మా అనంతకోటి కృతజ్ఞతాభి వందనములు. మా కొఱకు మీరెంతయో శ్రమించిరి. పాటు పడిరి. పోరాటమును సల్పిరి. బాధలను భరించిరి. ఆశాజ్యోతిని వెలిగించిరి. సంకటములను సహించిరి. మాకొరకై ఒక మహాకార్యమును సంకల్పించిరి. నిర్వహించిరి. బాటను ఏర్పరచిరి. కార్యమును సాధించిరి. నీ మ్రోల ప్రణమిల్లి మేము మీ కెంత ఋణపడియున్నామన్న సంగతి ఒక నిముసమైనా విస్మరించకుండునట్లు అనుగ్రహింపుమని వేడుకొనుచుంటిమి.

శ్రీమాత

శ్రీఅరవిందుల మహాసమాధి గురించి శ్రీమాత

స్వార్థరహితమైన ఒక మహాకార్య నిర్వహణలో శ్రీఅరవిందులు దేహత్యాగం చేశారు. సాముదాయక సంసిద్ధి ఘడియను శీఘ్రతరం కావించటం కోసమే తన స్వదేహంలో సంసిద్ధిని పరిత్యజించారు. నిజానికి పృథ్వీగనుక మరింత చక్కగా ప్రతిస్పందించి ఉంటే ఈ త్యాగం అవసరమయ్యేదికాదు.

తన పరివర్తనాకార్యానికి మరింత సంపూర్ణంగా సాయంచేయడం కోసమై తన భౌతిక జీవితాన్ని పరిత్యాగం చేసిన మహనీయుని దివ్యసమక్షంలో మనం నిలబడి యున్నాము.

మనం ఏం చేస్తున్నామో తెసులుకొంటూ మన ఆలోచనలనూ, అనుభూతులనూ, కర్మలనూ గమనిస్తూ, ఆయన సదా మనతోనే ఉన్నారు.

*

శ్రీఅరవిందులు ఏ రకంగానూ అశక్తులు గాలేదు; కొద్ది గంటల్లో శరీరం వదిలిపెట్ట బోతూకూడా పడకపైనుండి లేచి, చాలాసేపు తన వాలుకుర్చీలో కూర్చొని అందరితోనూ హాయిగా మాట్లాడారు. శ్రీఅరవిందులు బలవంతంగా శరీరం వదలాల్సిన అవసరం అనేది ఏమీ లేదు. మన ఊహలకందని కొన్ని ఉదాత్తకారణాలవల్ల ఆయన అలా చేయాలనుకొన్నారు.

అది అర్థం చేసుకోలేనప్పుడు నిశ్శబ్దత పాటించడమే శ్రేయస్కరం.

*

శ్రీఅరవిందులు చాలా చలాకిగా సూక్ష్మ భౌతిక ప్రపంచంలో నిత్యమూ ఉన్నారు. నేను ఇంచుమించు ప్రతిరోజూ ఆయన్ని దర్శించుకుంటాను. నిన్న రాత్రి చాలా గంటలు ఆయనతో గడిపాను.

నీవు సూక్ష్మ భౌతికంలో ఎరుకతో ఉండగలిగితే ఆయనను తప్పక దర్శించగలవు, వారు దానినే అసలైన భౌతికలోకం అంటారు. దానికి చైత్యకంతో ఏమీ సంబంధంలేదు.

శ్రీమాత

అనువాదం: అమరవాది ప్రభావతి, అమరవాది వెంకటరామశాస్త్రి

శ్రీఅరవిందుల మహాసమాధి
నిరోద్ బరన్ వివరణాత్మక నివేదన

శ్రీఅరవిందులు "నేనిక్కడే, నేనిక్కడే"

ప్రపంచమంతా శ్రీఅరవిందుల గురించి, వారి సాధనగురించి మరింత ఎక్కువగా కుతూహలపడుతున్న సమయంలో, వారు ఈ పృథ్వీరంగంనించి తప్పుకున్నారు. పైకి చూడ్డానికి ఇది విధియొక్క వింతఘటనగా కనిపిస్తుంది. కాని వారి జీవితాన్ని అధ్యయనం చేసినప్పుడు, ఒకటికన్న ఎక్కువసార్లె పూర్తిగా అనుకోనివిధంగా జరుగుతూఉండేదని తెలుస్తుంది, అది స్వయంగా వారు ఎన్నుకొన్న 'విధి' అన్నట్టుగా. వారి జీవిత ఆరోహణాస్థితులలోని నిశ్చయాత్మక సంఘటనల విషయంలో అది ఒక క్రమపద్ధతిలో సంభవిస్తోంది. వారి జీవిత రేఖ ఉచ్ఛస్థితిలోకి వెళ్తూ ఉండగా, ఒక్కసారి దాన్ని కిందికి లాగుతూ ఐ.సి.ఎస్. పదవి నొదిలి ఏ హంగులు, ఆర్భాటాలు లేని బరోడా సంస్థానంలో ఉద్యోగం చేయడానికి సిద్ధపడ్డం ఒక ఉదాహరణ. మళ్ళీ జీవనరేఖ ఉచ్ఛస్థితిలో ఉండి, అతడు ప్రజల దృష్టిని, ఆరాధనని అందుకున్నప్పుడు, ఆ గొప్ప ప్రతిష్ఠాత్మక శిఖరాన్ని అవలీలగా వదిలారు. వారి జీవన సూర్యుడు మబ్బుల చాటున దాగాడు. తెరచాటున ఉండి పనిచేసి మళ్ళీ జాజ్వల్యమానంగా ప్రకాశిస్తూ, అందరినీ ఆశ్చర్యంలో, ఆనందంలో ముంచుతూ, రాజకీయ తెర్పై వెలిగింది.అయితే ఆ ఆనందాన్ని ఆస్వాదించకుండానే వారి జీవితంలోని ఆ కాంతి, వారు అత్యంత మహత్తరమైన అనుభవాలుపొందిన జైలు నీడల్లో దాగింది. వారు కారాగారం నించి విడుదలైన సందర్భంలో వారి బృహత్తరత్యాగం, వారి వివేకపూరిత మార్గదర్శకత్వంవల్ల జాగృతి పొందిన అఖండ భారత జాతి, ఈ దేశానికి నాయకత్వం వహించమనే విన్నపంతో వారిముందు నిలిచింది.

మళ్ళీ ఓ రాత్రి ఆయన మాయమై, ఎవ్వరికీ ఆచూకీ లేకుండా, ఏకాంతంగా పాండిచ్చేరిలో అనేక సంవత్సరాలు గడిపారు, ఇది సరిపోదన్నట్లుగా 1926 లో మరింత ఏకాంతంలోకి ప్రవేశించారు. అది వారు సాధనలో అత్యంత ఉత్కృష్ట మైన మొదటి విజయంపొందాక ప్రపంచ శిఖరం మీద ఆ పరమాత్మ శక్తియొక్క

శ్రీఅరవిందుల మహాసమాధి
నిరోద్ బరన్ వివరణాత్మక నివేదన

శ్రీఅరవిందులు "నేనిక్కడే, నేనిక్కడే"

ప్రపంచమంతా శ్రీఅరవిందుల గురించి, వారి సాధనగురించి మరింత ఎక్కువగా కుతూహలపడుతున్న సమయంలో, వారు ఈ పృధ్వీరంగంనించి తప్పుకున్నారు. పైకి చూడ్డానికి ఇది విధియొక్క వింతఘటనగా కనిపిస్తుంది. కాని వారి జీవితాన్ని అధ్యయనం చేసినప్పుడు, ఒకటికన్న ఎక్కువసార్లే పూర్తిగా అనుకోనివిధంగా జరుగుతూఉండేదని తెలుస్తుంది, అది స్వయంగా వారు ఎన్నుకొన్న 'విధి' అన్నట్టుగా. వారి జీవిత ఆరోహణాస్థితులలోని నిశ్చయాత్మక సంఘటనల విషయంలో అది ఒక క్రమపద్ధతిలో సంభవిస్తోంది. వారి జీవిత రేఖ ఉచ్ఛస్థితిలోకి వెళ్తూ ఉండగా, ఒక్కసారి దాన్ని కిందికి లాగుతూ ఐ.సి.ఎస్. పదవి నొదిలి ఏ హంగులు, ఆర్భాటాలు లేని బరోడా సంస్థానంలో ఉద్యోగం చేయడానికి సిద్ధపడ్డం ఒక ఉదాహరణ. మళ్ళీ జీవనరేఖ ఉచ్ఛస్థితిలో ఉండి, అతడు ప్రజల దృష్టిని, ఆరాధనని అందుకున్నప్పుడు, ఆ గొప్ప ప్రతిష్ఠాత్మక శిఖరాన్ని అవలీలగా వదిలారు. వారి జీవన సూర్యుడు మబ్బుల చాటున దాగాడు. తెరచాటున ఉండి పనిచేసి మళ్ళీ జాజ్వల్యమానంగా ప్రకాశిస్తూ, అందరినీ ఆశ్చర్యంలో, ఆనందంలో ముంచుతూ, రాజకీయ తెరపై వెలిగింది.అయితే ఆ ఆనందాన్ని ఆస్వాదించకుండానే వారి జీవితంలోని ఆ కాంతి, వారు అత్యంత మహత్తరమైన అనుభవాలుపొందిన జైలు నీడల్లో దాగింది. వారు కారాగారం నించి విడుదలైన సందర్భంలో వారి బృహత్తరత్యాగం, వారి వివేకపూరిత మార్గదర్శకత్వంవల్ల జాగృతి పొందిన అఖండ భారత జాతి, ఈ దేశానికి నాయకత్వం వహించమనే విన్నపంతో వారిముందు నిలిచింది.

మళ్ళీ ఓ రాత్రి ఆయన మాయమై, ఎవ్వరికీ ఆచూకీ లేకుండా, ఏకాంతంగా పాండిచ్చేరిలో అనేక సంవత్సరాలు గడిపారు, ఇది సరిపోదన్నట్లుగా 1926 లో మరింత ఏకాంతంలోకి ప్రవేశించారు. అది వారు సాధనలో అత్యంత ఉత్కృష్ట మైన మొదటి విజయంపొందాక ప్రపంచ శిఖరం మీద ఆ పరమాత్మ శక్తియొక్క

ఈ పరమోత్కృష్టత్యాగం యొక్క సంపూర్ణ విశిష్టత మన పరిమిత జ్ఞానానికి గ్రాహ్యం కాకుండానె ఉండిపోయింది. 'దిమదర్' పొరపడవీలులేని మాటల్లో మనకోసమే వారు మృత్యువుని అంగీకరించారని చెప్పింది. అది మానవులకోసం వారుచేసిన ఉదాత్తమైన త్యాగం. దాని చరిత్రపూర్వాపరాల్లోకి వెళ్ళాలంటే రెండేళ్ళు వెనక్కి, అంటే ఈ త్యాగాన్ని సంపూర్ణంచేసిన ఆ మొదటి అనారోగ్యలక్షణం దగ్గరకెళ్ళాలి.అది ఆ విశాల గగన తీరాలపై ఓ చిన్ని మబ్బు లాంటిది. దానికి ఎవరూ అధిక ప్రాముఖ్యత ఇవ్వలేదు. కాని శ్రీఅరవిందులు దాని అర్థమేమిటో తెల్సుకోవాలనుకున్నారు. వారి శిష్యుడు కలకత్తాలోనే ప్రజ్ఞావంతుడైన సర్జన్ డా. సన్యాల్ దర్శనానికి వచ్చినప్పుడు అతడిని సంప్రదించారు. అతడు దానిని ఒక అపాయకర మైన హెచ్చరికగా భావించి, నిర్లక్ష్యంచెయ్యవద్దని చెప్పాడు. అతడు 'శ్రీఅరవిందులకు', ప్రొస్టాటిక్ గ్రంధి ఎన్‌లార్జ్మెంటని, దాని మొదటి లక్షణం ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడమని 'ది మదర్'కి చెప్పారు. ఆ తరువాత ఆ లక్షణాలన్నింటినీ పూర్తిగా వివరించారు. అయితే ప్రస్తుతానికి భయపడాల్సినదేదీలేదని, వారిని జాగ్రత్తగా చూడమని మమ్మల్ని హెచ్చరించాడు. ప్రారంభంలోనే ఆ లక్షణం గురించి సరిగ్గా తెల్సుకోవడం చాలా ఉపయోగకరమైన విషయం, ఎందుకంటే అప్పుడు 'శ్రీఅరవిందులు' దానిపై చర్య తీసుకోగలరు. ఆ యా విషయాలగురించిన జ్ఞానం, ఆ విధానం గురించిన పూర్తి వివరణ, యోగశక్తియొక్క కార్యాచరణని మరింత ప్రభావితం చేస్తుంది. ఇప్పుడు ఆ పోరాటం ఆ పగటివెలుగులో జరుగుతుంది. ఇప్పుడు అజ్ఞానపు ముసుగు వెనక ఆ చీకటిశక్తి దాక్కొని దొంగదాడి చేయడం కుదరదు. అయితే ఈ పోరాట ఫలితం గురించి మాకే సందేహం లేదు, కాని ఒకసారి 'దిమదర్' మిగిలినవారిలో ఎంత ప్రమాదకరమైన పరిస్థితినైనా సరిచేయగలం, కాని మా విషయాని కొచ్చేసరికి విషయం చాలా భిన్నంగాను, కష్టసాధ్యంగాను ఉంటుందని మాకు చెప్పారు.

మేం అనుకొన్నట్లుగానే, ఓ రెండునెలల తరువాత ఆ లక్షణాలన్నీ పూర్తిగా పోయాయి. ఆ తరువాత దర్శనానికి సన్యాల్ వచ్చినపుడు 'శ్రీఅరవిందులు' అతడితో ధృఢస్వరంతో "ఇంక ఆ విషయం నన్ను బాధించటంలేదు. నేను దాన్ని నయం చేసాను." అని నొక్కి చెప్పారు. మా నమ్మకం నిజమైంది.

ఆయన మహాకావ్యం "సావిత్రి" పై పని చురుగ్గా శక్తి, ప్రోత్సాహాలతో

సాగుతోంది. పుస్తకం తరువాత పుస్తకం, పునః పరిశీలించబడి, విడుదలై, ప్రచురణకు సిద్ధమౌతోంది. 400 నించి 500 ల వాక్యాలదాకా క్రమంగా గొప్ప సౌందర్యం తో ఒక ప్రవాహంవలె, ఆ కవితాధారనువారు డిక్టేట్ చేస్తుంటే, ఆ కావ్యవిస్తృతి, విశ్వదర్శనం, ఆ మంత్రముగ్ధమైన భాషా విన్యాసం విశ్వాన్ని తన కౌగిట ఇముడ్చుకునేది. ఇదే పద్ధతిలో సాగితే "సావిత్రి" పూర్తవడానికి ఎక్కువ కాలం పట్టదు. అందరి పెదవులపై ఒకటే ప్రశ్న, "సావిత్రి ఎంతవరకు వచ్చింది?"అని.

కాని 'సావిత్రి' ఒక్కటే వారి మొత్తం వ్యాసంగం కాదు. వారికి బహుముఖమైన, అత్యంతభిన్నము, విస్తృతము, అయిన వ్యాసంగాలున్నాయి. వాటన్నింటినీ సమర్థవంతంగా చేయగల అద్భుత అంతఃస్ఫూర్తి, ఆ పట్టు, ఆశక్తి వారికి మాత్రమే ఉన్నాయి. శ్రీఅరవిందులు ఈ ప్రపంచాన్ని పట్టించుకోకుండా ఒక యోగివలె పూర్తిగా ఆంతరిక జీవితాన్ని గడుపుతూ, ఇప్పుడు అతి కొద్దిమంది శిష్యుల తన విముక్తికోసం సాధన చేస్తున్నారని ప్రపంచం పొరపాటు నమ్మకంతో ఉంది. లేదా అలా ఉండడానికలవాటుపడింది. ఎంతో ఉన్నతస్థాయికి చెందిన క్రియాశీలమైన వారి వ్యక్తిత్వాన్ని ఎలా అపార్థం చేసుకున్నారన్నది ఆశ్చర్యకరమైన అర్థంకాని విషయం. ఒక్కసారి వారు జీవితంలో ఉన్నప్పుడు ఎలా ఉండేదో తిలకిద్దాం. వారు అత్యంత కఠినమైన రాజకీయ జీవితంలో ఉన్నప్పుడు కూడా ముఖ్యమైన ఆధ్యాత్మిక అనుభవాలను ఏవిధంగా పొందారో, అలాగే ఏ సంసిద్ధికోసమో యోగసాధనగాసాగే వారి జీవితకాలంలో ఆచంద్రార్కం నిలిచేటట్లు వ్రాసిన గ్రంథాలలో ఏ మున్నదో గుర్తు చేసుకుందాం. గొప్ప బృహత్తర శాశ్వత గ్రంథంగా నిలిచిపోయే 'సావిత్రి' కావ్యం కాకుండావారి నిత్యపఠనంలో భాగంగా ఉండి వార్తా పత్రికలు, జర్నల్స్ వార, పక్ష, మాసపత్రికలు, వీటిలో కొన్ని ఆశ్రమంతో సంబంధం కలవారిచే సంస్కరించబడిన, ఆశ్రమానికి సంబంధించినవి. అవిగాక నాలుగయిదు భాషలలో వ్రాయబడిన వ్యాసాలు, కవితలు, లేఖలు, ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వ్రాయించడం, వీటన్నింటికీ తలమానికంగా స్వీయ, ఇతరుల, వ్రాతప్రతులను పరిశీలించడం సరిచూడడం లాంటివన్నీ వారి నిత్యకృత్యంలో భాగం. అదీగాక ముద్రణా విభాగం నించి వచ్చే ఒత్తిడి , సరే భౌతికంగా వచ్చే ఈతిబాధలకు వారి ఆశీస్సులు కోరుతూ. సహాయం కోరుతూ, వచ్చె విన్నపాలు ఆ చిట్టా ఎంత దీర్ఘ మైనదంటే, అది గ్రుడ్డివాడికళ్ళుకూడా తెరిపిస్తుంది. ఈ పనంతాకూడా దాదాపు

రెండుగంటల సమయంలో పూర్తయిపోతుంది. రోజులో తరువాత కాలంలో వారిలో అద్భుతమైన ఒక నిగూఢశక్తి అభివృద్ధి చెందింది లేదా అభివృద్ధి చెందినట్లు మొట్టమొదటిసారి మేం గమనించాం. నేను ఏదైనా ఒక వ్యాసం చదవడానికి తీసుకుంటే వారు "నువ్వు దీన్ని ఇంతకుముందు చదవలేదా?" లేదన్నది నా జవాబు. లేదా, గట్టిగా చెప్పగలవా అని వారడిగేవారు. అది ఈ రోజె అందింది "ఎలా తెలుస్తుంది." అని నేను చెప్తే, "చాలా వింతగా వుంది, "నాకు దీనిలో ప్రతిమాట విన్నట్లే ఉంది" అనేవారు. ఇలా ఒక్కసారి కాదు, అనేకసార్లు జరిగింది. ఈ మామూలు శ్రమను ఎవరైనా గుర్తించవచ్చు, కాని ఓ మహాయోగీశ్వరునిగా వారి విశ్వ కార్యాచరణని, ఏ దృష్టి చూడగలదు? దృష్టిని వికసింపజేసే "సావిత్రి" చరణాలద్వారా మన మనకదృష్టిని చూపిస్తే, లేదా వారి తదితర గ్రంథాలద్వారా లేదా వారు అనుకోకుండా ఏ కొంచెమో బయటకు చెప్పినప్పుడు చూడగలం. వారితో మేం, బృందావనంలోని గోపబాలకుల్లా వ్యవహరించేవాళ్ళం, స్నేహితులమాదిరిగా హాస్యం చేస్తూ, అప్పుడప్పుడు దెబ్బలాడుతూ, అనేకవిషయాలపై చర్చలు చేస్తూ, కళల దగ్గరనుండి జిహ్వాచాపల్యంకలిగించే రుచులదాకా వారితో ముచ్చటించేవాళ్ళం, ముఖ్యంగా ఆ చివరి కొద్ది సంవత్సరాల సాహచర్యంలో.

7. వారి పెదవులనుంచి సున్నితంగా జాలువారే అభివ్యక్తి, వారిలో తక్షణం వెలిగే ఛలోక్తుల మెరుపులు, అన్నింటికంటే నిశ్చల, నిశ్శబ్ద, నిరాడంబరమైన వారి విలక్షణమైన తీరు, వారి నిరంతర అప్రమత్తతతో, సూక్ష్మగ్రాహ్యతతో మమ్మల్ని ప్రతికూల శక్తులనుంచి రక్షించే తీరు – అదంతా మా అదృష్టం. అయితే మాముందుకన్పిస్తున్న ఆ వ్యక్తి విస్తృత విశ్వ కార్యాచరణను ఛాయామాత్రంగానైనా మా మనసులు గ్రహించగలిగాయా? అన్నింటినించీ విడిపడి ఉండే వారి గొప్పతనం, నిష్పాక్షికమైన విశాలత్వం, అపారమైన ఔదార్యం, మాధుర్యం, గమనిస్తే సాక్షాత్తు శివుడే, ఈ పృథ్విని, వేళ్ళతో సహా పాతుకుపోయిన అజ్ఞానాన్నించి విముక్తి కల్గించడానికి ఈ భువికు దిగివచ్చాడా అనిపిస్తుంది. – వారికి దీటైన వారిని మనం ఎక్కడ చూడగలం? వారి అనారోగ్యం బాగా ఎక్కువైనప్పుడు కూడా, వారు బాధల్లో ఉన్న వారి పిలుపు వినడానికి సిద్ధంగా ఉండేవారు. ఒక ఉదాహరణ చూపాలంటే వారు "సావిత్రి" యొక్క చివరి రెండు కాంటోల తుది డ్రాఫ్టులను తయారుచేసుకుంటున్నప్పుడు, వారికి ఆశ్రమం బయట వేరే ప్రదేశంలో ఉన్న సాధిక నించి సహాయం కోరుతూ

ఉత్తరం వచ్చింది. ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. దానికి కొందరు కరొనరి థ్రోంబోసిస్ అన్నారు, కొందరు సెర్వికల్ రిబ్ అన్నారు, మరి కొందరు కేన్సర్ అన్నారు. అందరూ తలొక రకమైన వైద్యం సూచించారు. మృత్యుముఖంలో ఉన్న ఆమె, గురువు మీదే సర్వభారాన్ని మోపి, శరణాగతిచెంది, వారికి ఓ టెలిగ్రాం పంపింది. ఏమైనా ఫరవాలేదు, ఒక్క శ్రీఅరవిందుల శక్తిమీదే ఆధారపడతానని వ్రాస్తూ. సమాచారం నిత్యం వస్తూ ఉండేది. తంతులద్వారా, ఉత్తరాలద్వారా, ఒక్కసారిగా మూడురోజులు ఏ సమాచారంలేదు. శ్రీఅరవిందులు ఆందోళన చెంది ఏదైనా సమాచారం అందిందా అని అడిగేవారు. చివరికి విసిగిపోయి ఏ సమాచారం లేకపోతే నేనెలారక్షించేది? అన్నారు. ఆ ఒక్క పరుష కుదుపుమాట తరువాత సమాచారం రావడం, ఆమె స్వస్థతపొంది ఆశ్రమంలో మంచి ఆరోగ్యంతో స్థిరపడడం జరిగింది. అంతా ఆనందించాం. వారి ఆంతరమాధుర్యాన్ని ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాకాని అనుభవించినవారు గొప్పభాగ్యంగా, దైవకృపగా వారి హృదయాల్లో పదిలపరుచు కుంటారు. అన్నిటికంటే వారి హృదయానికి సన్నిహితమైన పని "సావిత్రి" ఒక్కటే. ఏదోరోజు ఈ ప్రపంచ ఊహాశక్తి నదిజ్వలింప చేయగలదు – ఆ కావ్య విస్తృతి, గంభీరమైన ప్రతీకల సౌందర్యం, సునిశితమైన పదజాలం, అలరించే సాహసవంతమైన భావవ్యక్తీకరణలు, ఒక శిల్పి శిల్పాన్ని చెక్కినంత శ్రద్ధగా, ప్రతి చిన్న విషయాన్ని ఎంతో శ్రమకోర్చి ఆ కావ్యకన్యను తీర్చిదిద్దారు. మొదటి పుస్తకం ఒక్కటే పదిసార్లు పునః పరిశీలించబడింది. అదే భగవత్ -కృషితో మొత్తం రచనంతా సాగివున్నా, లేదా ఒక బలహీనమైన, కొన్ని సమయాల్లో, వారి దివ్యశక్తితో అడుగుకలిపినడువడానికి అయిష్టత చూపించిన ఈ సహాయకుని మీద ఆధారపడేటట్లు బలవంతం చేయబడి వుండకపోయినట్లైతే, వారి స్వీయజీవన వెలుగు ఉపసంహరించుకొనకముందే "సావిత్రి" వెలుగును చూడగలిగి వుండేది. కాని అది జరగలేదు. క్రితం సంవత్సరం మధ్యలో, ఆ అనారోగ్యలక్షణాలు తిరిగి బయట పడ్డాయి. దానితోపాటు వారు వ్యవహరించే తీరుమారింది. విస్తృతమైన వివరణ మానేసి, చాలాక్లుప్తంగా మాట్లాడేవారు. ఆ రత్నాల్లాంటి పలుకులు క్రమక్రమంగా తగ్గిపోయాయి. కొన్ని రోజులు కేవలం పనికి సంబంధించిన అవసరమైన ఒకటి, రెండు మాటలు తప్ప ఇంకేమీ ఉండేవికావు. మేం వారిని వారి మౌనంలోంచి ఏదో విధంగా బయటకు తీసుకువద్దామని చూసినా అవును కాదు, తప్ప మరే

మాటలుండేవి కాదు. ఒక్కొక్కసారి మహా అయితే మా ప్రయత్నాలకు బహుమతిగా ఓ చిరునవ్వు దొరికేది. సహజంగానే మేం ఈ నిశ్శబ్దంయొక్క మర్మం గురించి అంచనా వేయడం మొదలుపెట్టాం. ఈ ప్రస్తుత ప్రపంచం యొక్క స్థితి, వారు సావధానంగా ఉండడానికి కారణం అనుకునేవాళ్ళం, ఎందుకంటే వారు ఒకసారి పరిస్థితి నిజంగానే చాలా గడ్డుగా ఉందని చెప్పారు. సారవంతమైన మా మస్తిష్కంలో ఏవేవో సంభావ్యతలు కదిలేవి. లేదా మళ్ళీ అనారోగ్యం బయటపడిందా? అన్నది మరోప్రశ్న. అయితే మా ప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యేవి. అవి వారు ధరించిన ఏకాంత కవచాన్ని సమీపించలేక పోయేవి. అతి సమీపంగా ఉంటూనే వారు చాలా దూరానికి పోయి, ఉండేవారు. అయితే వారి తీరు వారి కార్యాచరణకు భంగం కల్గించలేదు. "సావిత్రి" పనిలో వేగం తగ్గింది. ఆ రెండు పెద్ద కాంటోలు తిరిగి పరిశీలించడం ప్రారంభించాం. ఇప్పటికే 200 నించి 300 దాకా కొత్తవాక్యాలు చేర్చబడ్డాయి. అది ఎలాంటి పునః పరిశీలన! ప్రతి మాట ఖచ్చితంగా ఉండాలి, ప్రతి లైను పరిపూర్ణంగా ఉండాలి, కామాలు, వాక్యనిర్మాణంలో గుర్తుల దగ్గరనుంచి ఒక్క పొరపాటూలేకుండా ఉండాలి. ఒక పూర్వపదం అయిదుసార్లు మార్చబడింది. ఒక్క గుర్తు మార్చడానికి ఒక్కసారి మొత్తం ఆ భాగాన్నంతా చదవాల్సివచ్చేది. ఇవన్నీ నాలో ఓ నూతన దృష్టిని మేల్కొల్పాయి. కాని వారి సేవకుడికి తన సామాన్య మానవ భుజాలపై, ఆ పరిపూర్ణత్వభారాన్ని పూర్తి తృప్తికరంగా మోయడం చాలా కష్టసాధ్యమైన పని. కొన్నిచోట్ల ఆ మహత్తరకార్యం తన ఔన్నత్యాన్ని కోల్పోవ డానికి ఆ శిఖర స్థాయిని చేరకపోవడానికి అదే కారణమై వుండవచ్చు.

ఈ సమయంలో ముద్రణాలయంనించి మరో క్రొత్త రచన పంపమని కోరారు. "ఫ్యూచర్ పొయిట్రీకి" ప్రాధాన్యతనిచ్చి, ఒక అధ్యాయాన్ని కూడా వ్రాసారు. అయితే ఆధునిక కవిత్వంపై కొన్ని పుస్తకాలను సంప్రదించవలసివచ్చింది. అందువల్ల ఆ పనిని పక్కన పెట్టారు. "మళ్ళీ సావిత్రి" పని చూద్దాం అన్నారు. మళ్ళీ ఆ రెండు కాంటోలే. ఆ అస్వస్థత లక్షణాలు ఇంకా తగ్గలేదు. అదృష్టవశాత్తు అవి పెరగలేదు కూడాను. వారి పూర్తి దృష్టి ఇప్పుడు "సావిత్రి" మీదే కేంద్రీకరించబడింది, దానికి మేం రోజులో ఓ రెండుగంటలు మాత్రమే కేటాయించ గలుగుతున్నాం. అందువల్ల అది ముందుకు సాగడం కొంత నెమ్మదించింది. ముఖ్యంగా వారు మరొకరికి వ్రాయడానికి చెప్తూ, తన నడకకు దారి చూపడానికి మరొకరి కంటిచూపుపై

ఆధారపడవలసి వచ్చింది. ఇప్పుడు "బుల్లెటిన్" నించి ఒక వ్యాసంకోసం కబురొచ్చింది. అది పూర్తయ్యాక ఉత్తరాలు, చిన్నపెద్ద రచనలు ఎంతగా పెరిగిపోయాయంటే చివరికి వారు "నా అసలైన పనికి సమయం లేదని"అనకండా ఉండలేనంత. మార్గం కొంతవరకు నిరాటంకంగా తయారైంది. వారు తరువాత దేన్నీ ఎన్నుకోబోతారో అని ఆశ్చర్యపోతూ ఉంటే, వారు ప్రకటించారు. "సావిత్రి" తీసుకో. నేను త్వరలో దాన్ని పూర్తి చేయాలనుకుంటు న్నాను." ఆ చివరిమాట నా చెవిలో బాంబులా పేలింది. త్వరగా ముగించడమా, ఏ జరగబోతోంది...? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. విభ్రాంతిగా చూసిన నా చూపుకి ఉదాసీనవదనం కనిపించింది. ఆ విధంగా ఆ రెండు కాంటోలతోను మా కుస్తీ, మళ్ళా మొదలైంది. అయితే నన్నింకా ఆశ్చర్యపరచినది వారి స్వభావానికి విరుద్ధంగా వారు వేగాన్ని పెంచడం, వారు వ్యవహరించే తీరు, గంభీరమైన వారి పద్ధతి, నిదానమైన వారి పనితీరు, కాలం శాశ్వతంగా వారి చేతుల్లో ఉన్నట్లు ఉండేవారి మూర్తిత్వం ఎవరితోను సరిపోల్చలేనిది, మూర్తీభవించిన దివ్యత్వం తప్ప వారిని మరిదేనితోనూ పోల్చలేం. అలాగే వారి విజయాలు, వెనకడుగులు, లోతుల్ని కొలవడాలు, ఉన్నత శిఖరాలు స్పర్శించడాలు అన్నీ విశిష్టమైనవే. వారు ఉచ్చరించిన ప్రతి మాటలోను ఒక నిదానం, వారు తీసుకొనే ఆహారాన్ని పూర్తిగా నిదానంగా ఆస్వాదించడం, వేసే ప్రతి అడుగు లలితంగా పృథ్విని స్పర్శించడం అన్నీ విశిష్టమైనవే. వారి బీరువాను శోధిస్తే, అది "సావిత్రి" కాపీల గుట్టలతో నిండి ఉంది. అందులో ఒకే కాంటోవి 5, 6 రకాల ప్రతులతో, ఇక్కడ అక్కడ నోటు పుస్తకాలలో విడివిడి కాయితాలల్లో చిన్నచిన్న బ్లాక్స్‌ల్లో, వాక్యాల తరువాత వాక్యాలు, కొట్టివేతలు, క్రిందికి పైకి గుర్తులు అదొక విస్తృతకావ్యయుద్ధభూమి. ఒక మేధావా లేక శ్రమిస్తున్న భగవంతుడా? అన్న పద్ధతిలో పనిచేసేవారు. వారి ముఖతా "సావిత్రి" ని త్వరలో పూర్తి చెయ్యాలనుకుంటున్నానని వినటం నాకు ఆశ్చర్యంగానే అనిపించింది. అదొక్కటే కాదు. ఇప్పుడా పరిపూర్ణత పరిపక్వత కోసం సడలని సంకల్పం కానీ, దానిపై అది వరకటి అమితోత్సాహంగానీ లేవు. దానికి విరుద్ధంగా భావాల, పదాల పునరుక్తి , కావ్యబృహన్నిర్మాణంలో గాఢత, క్లుప్తతల్లో స్పష్టమైన లోపాలు కనిపించేవి. ఈ రెండు కాంటోలని జాగ్రత్తగా పరిశీలించినవారు ఈ లోటును గుర్తించగలరు." ఏం జరిగింది? ఏమిటా పొరపాటు? ఎందుకు వారు సహనాన్ని కోల్పోతున్నారు?

అస్వస్థతా? ఎందుకు వారు చాలా గంభీరంగా ఉంటున్నారు? ఇవన్నీ నాలో రేగుతున్న ప్రశ్నలు? ఆ సుదీర్ఘ పయనంలో అనేక చుట్టు తిరుగుళ్ళు, వడిదుడుకుల కోర్చిన తరువాత లక్ష్యం దృగ్గోచరమైంది. ఈ రెండు కాంటోలు ఎంత తిప్పలు పెట్టాయో చెప్పశక్యం కాదు! ఎవరైతే అవిశ్రాంతంగా ఆగని ధారగా, గొప్ప సౌందర్యంతో, భావుకత, ఉద్వేగం, యోచన, దర్శనాలతో, నిర్వాణంలాంటి విషయాల మీద కాంటోలకు కాంటోలు, సరస్వతి వారి కంఠంలో కొలువున్నట్లు డిక్టేట్ చేసేవారో అలాంటివారు, వాక్య నిర్మాణంలో వచ్చే గుర్తుల గులకరాళ్ళవద్ద కూడా నిలిచిపోతు న్నారు! చివరికి చివరికాంటోలు ముగిసాయి. చివరిగా ఫుల్‌స్టాప్ పెట్టబడింది. వారి పెదవులపై ఓ సంతృప్తితో కూడిన నవ్వు విరిసింది. "ఆ పూర్తయింది" అని అన్నారు. ఆ నవ్వు నాకెంత బాగా గుర్తుండిపోయిందో ప్రయాసతోకూడిన సుదీర్ఘ ప్రయాణం తరువాత అలసిపోయి చివరకు తను చేరాల్సిన స్థానం వచ్చినప్పుడు కలిగే తృప్తి. ఆ దరహాసంలోవుంది. కాని ఇంకా అది గమ్యం కాదు. ఇంకా మైళ్ళకొద్దీ ప్రయాణం ఉంది. కొన్ని ముఖ్యమైన ఘట్టాలు ఉన్నాయి. "ఇప్పుడింకేం మిగిలింది?" అన్నది వారి రెండవప్రశ్న."ది బుక్ ఆఫ్ డెత్" 'ఎపిలాగ్' ఆ రెండునా! "ఆ సంగతి తరువాత చూద్దాం." అని జవాబిచ్చారు. ప్రశాంతంగా, తృప్తిగా ఉన్న స్వరంతో. కాని నాకు తృప్తి కలుగలేదు. ఆచివర్లో ఉన్న పునరుక్తులు, వారు తొందరలో చెప్పినవి నా చెవిలో మార్మోగాయి. కాని నా అభిప్రాయాన్ని సమయం వచ్చినప్పుడు చెప్పవచ్చని, మళ్ళీ పునః పరిశీలన కోసం వేచి ఉన్నాను. వారి నిశిత దృష్టిని ఈ తప్పులు తప్పించుకునివుండవు. అవి చాలా రోజుల తరువాత బాధతో అంధకారం అలముకున్న చైతన్యంతో ఆ పొరపాట్లని, పునరుక్తులని, నేను భావించినవన్నీ కొత్త అర్థంతో స్ఫురించాయి.

ఆమె నిస్సహాయంగా నిలబడే పరిస్థితి ఓ రోజు రావచ్చు
ప్రపంచ పతనంతోపాటు తానుకూడా అపాయం అంచున నిలిచినవేళ
ఒంటరిగా, పరాజితయై ఆమె నిలచిన ఆ మహత్తర నిశ్శబ్దంలో
స్వర్గంవైపు చేతులు చాచి రోదించకండి
ఎందుకంటే ఆమె మాత్రమే సహాయం చేయగలదు
ఆమె ఒక్కతె తనను, ప్రపంచాన్ని కూడా రక్షించగల శక్తి స్వరూపిణి.

ఈ వాక్యాలు వారి చివరి సందేశం. మన కిచ్చినవారి చివరి ఉపదేశం కావా?

వారు లేని ఆ వెలితి నెమ్మదిగా ఆవిరైపోయింది. వారి కుడిభుజం, దాని స్థానంలో విసుగులేక వరాలిచ్చె తల్లి "దిమదర్" ప్రకాశించింది.

అనుకున్న పునః పరిశీలన ఎన్నటికీ జరగలేదు. ఆ రెండు కాంటోలు ముగిసేసరికి శీతాకాలం వచ్చింది. దానితో వారి అనారోగ్య లక్షణాలు ఎక్కువయ్యాయి. మూత్రం ఎక్కువగా పోయేది. దానితో అసౌకర్యం. ఈ చిహ్నలు మళ్ళీ మళ్ళీ బయట పడుతూండేవి. అవి మళ్ళీ బాగుపడుతూండేవి. ఇంత జరుగుతున్నా అది అసౌకర్యం కలగచేస్తున్నా వారు పని మాత్రం ఆపేవారుకాదు. చాలాసార్లు వారి భౌతిక అస్వస్థతలవల్ల కొంతపని ఆగుతుందేమోనని ఎదురుచూసేవాడిని, ఆశపడేవాడిని, కాని ఈ భౌతిక బాధలు వారి పనికి ఆటంకం కాదు. ఒక్క అర్థగంట సమయం ఉన్నా దాన్ని ఉపయోగించుకున్నారు. ఒక్కొక్కసారి నేను ఈ రోజు ఎక్కువ సమయం లేదని చెప్పినప్పుడు వారు ఆ పనిని వాయిదా వేస్తారేమోనని అనుకునే వాడిని. నాకాశ్చర్యాన్ని కల్గిస్తూ, "మనం కొద్దిగా అయినా పనిచేద్దాం" అనేవారు. పనిపట్ల అగాధ ఆరాధనాభావం, ఆ చివరిబహుమతినందించింది. "సావిత్రి" వారి చివరి సందేశం. (వారి చివరి సందేశమైన "సావిత్రి" ని బహుమతి గా అందించింది)

ఆ అనారోగ్యం ఎక్కువయిన కొద్దీ, మేం వారి గురించి ఎక్కువ మథనపడే వాళ్ళం. నిజానికి మేం కేవలం ప్రేక్షకులమని, ఏం చేయాలో అది వారి చేతుల్లోనే ఉందవి నాకు తెలుసు. కాని అలాంటప్పుడు ఎందుకు ఆ వ్యాధి తగ్గుముఖం పట్టడంలేదు. అన్నది నాకు నేను తరచుగా వేసుకునే ప్రశ్న. మేం మానవశరీరానికి సేవ చేస్తున్నాంకాని మానవ పేషంటుకు కాదు. మిగిలిన గ్రహాలమీద జీవులకు పృథ్వీమీద నిబంధనలు ఎలా వర్తించవో, అలా మన పద్ధతులు, మన కార్యాచరణ విధానాలు వారికి సరిపడవు. భౌతికమైన అనేక ప్రతికూలస్థితులు ఈ దేహమనే పదార్థం మీద దాడి చేసినపుడు, దాన్ని పడగొట్టాలని చూస్తూన్నపుడు, వాటిని తిప్పి కొట్టగలిగేది వారి స్వీయ యోగశక్తి మాత్రమే.

ఇంక దర్శనానికి ఓ పదిరోజులుంది. సత్యవ్రతసేన్ అన్న సర్జన్ స్నేహితుడు దర్శనానికొచ్చాడు. అతడిని సంప్రదించాం. అతడు డా.సన్యాల్ అంతకు ముందిచ్చిన రిపోర్టుననుసరించి వ్యాధినిర్ణయంచేసి, గ్లాండు పెద్దదయింది అని చెప్పారు. ఒకసారి అది పూర్తిగా తగ్గిపోయినా, మళ్ళీ ఇప్పుడు అది బయటపడుతున్నదని వారుకూడా చెప్పారు. దానికి నివారణోపాయం ఏమిటి? అని వారడిగారు. దానికి

సర్జరీ చేయాలి. దానికి "దిమదర్" గాని, "శ్రీఅరవిందులు" గాని వప్పుకోరు, ఆ క్రూరమైన కత్తులు వారిపై పడనివ్వరు. మూత్రనాళిక కూడా వద్దన్నారు, పైగా ఇప్పుడది అంత అర్జంటూ కాదు. ఏదైనా జోక్యం అవసరమైతే అది దర్శనం తరువాత చేయాలని నిర్ణయించుకొన్నారు. అందువల్ల మేం మళ్ళీ ఆ అనారోగ్యం హెచ్చుతగ్గుల రేఖని నిశ్శబ్దంగా గమనిస్తూన్నాం. సహాయానికి రెడీగా ఉంటూ, జాగ్రత్తగా కనిపెట్టి ఉన్నాం. ఓ రాత్రి హఠాత్తుగా మూత్రం ఆగిపోయింది. నేను డా. సేన్ కోసం క్రిందికి వెళ్ళాను. ఇంతలో మళ్ళీ మూత్రం పోవడం మొదలైంది. నేను డాక్టర్ని తీసుకురావడానికి వెళ్ళానని తెల్సి వారు "ఎందుకు? అతడికేమైన మతి పోయిందా?" అని అన్నారు. నేను డాక్టర్ని తీసుకొని తిరిగివచ్చి వారన్న మాట విన్నాక, నాకు నిజంగా నా పిచ్చోలేక అవరోధం తొలగిపోవడమో, ఏది ఎక్కువ పులకింత ఇచ్చిందో తెలీదు. "నువ్వెందుకు అనవసరంగా అతడిని ఇబ్బంది పెట్టావు?" అని మళ్ళీ అనురాగపూరితంగా ఇలా అన్నారు. నేను స్వేచ్ఛగా మూత్రం విడుస్తున్నట్లు కలగన్నాను. మేలుకున్నాక నా కీ అవరోధం యెదురైంది. అంతకన్న ఏంకాదు, అర్థమైందా? "అని నవ్వుతూ" ఆందోళనకు ఏం కారణం లేదు అన్నారు. ఆ మర్నాడు ఈ కథ విన్న "దిమదర్" కూడా అలాంటి అభిప్రాయం వెల్లడించారు. "ఇన్నాళ్ళు శ్రీఅరవిందులతో ఉండికూడా నువ్వింకా భయపడు తున్నావా?" ఏం చేయను మదర్ అన్నాను, మన్నించమని కోరుతూ, 'మేం చూస్తున్నది సాక్షాత్తు శ్రీఅరవిందుల్ని' అన్నాను. "అందువల్లే నువ్వు అసలు భయపడక్కర్లేదు. వారి గొప్పశక్తి నీకు సహాయం చేస్తూ ఉంటుందని నీకు తెలీదా? ఇక్కడ భయానికి తావు లేదు, ముఖ్యంగా సేవచేస్తూన్న మీ లో ఉన్నారు అమ్మ. నేను సిగ్గుపడినా, ఉన్నతమైన అనుభూతి చెందాను.

దర్శనం ముంగిట్లో ఉంది. ఆ సాయంత్రం ఓ జ్యోతిష్యుని దగ్గరనించి ఓ ఉత్తరం వచ్చింది. అందులో శ్రీఅరవిందుల జీవితానికి ప్రమాద మని అది ఒక విషాదంగా మారే అస్వస్థతవల్ల జరుగుతుందని ఉంది. మేమంతా అది చూసి నవ్వుకున్నాం. కాని వారన్నారు. "అతడు సరిగ్గా ఏం వ్రాసాడో కనుక్కో.నాకతడు కొంతసత్యం పట్టుకోగలిగాడనిపిస్తోంది" అన్నది "అర్థంలేని మాట." అన్నది నా ప్రతి స్పందన. శ్రీఅరవిందులు జ్యోతిష్యం అధ్యయనం చేశారు. అది మనిషి గతాన్ని సరిగ్గా చెప్పగలదు. అని వారి అభిప్రాయం. కాని, భవిష్యత్తును కచ్చితంగా

చెప్పలేదు. ముఖ్యంగా యోగులవిషయంలో ఎందుకంటేయోగులు వారి భవిష్యత్తును ఇతరుల భవిష్యత్తును మార్చగలరు. వారు ప్రసిద్ధిచెందిన నారాయణ జ్యోతిష్యుని కథను ఓసారి చెప్పారు. అతడు శ్రీఅరవిందులగురించి చెప్పిన విషయాలన్నీ నిజమయ్యాయి ఒక్కటితప్ప. అది శ్రీఅరవిందుల వారి 63 వ సంవత్సరంలో చాలా జబ్బు పడతారని, అది వారి యోగం ద్వారా నయం చేసుకుంటారని, ఆ తరువాత బాగా వృద్ధాప్యం వచ్చేదాకా జీవిస్తారని చెప్పారు. "చూడు అందుకె జీవించి ఉన్నాను" అని నవ్వారు. ఈ ప్రపంచక్షేత్రం అంతా ముందే నిర్ణయించబడు తుందని, అది మారదని, అన్న విషయాన్ని వారు అంగీకరించరు. వారి ఉద్దేశ్యంలో ఇక్కడంతా సంభావ్యతల ఆట. ఒక యోగి ఈ సంభావ్యతలనూ తన భవిష్యాన్నీ ఇతరుల భవిష్యాన్నంతా మార్చగలడు. అలాంటప్పుడు శ్రీఅరవిందులు కార్యాన్నీ, శ్రీవారి జీవితాన్నీ, ఈ జ్యోతిష్కుడు నిర్ణయించడం పూర్తి అసంబద్ధమైన విషయం, అని మేం భావించాం. కాని జ్యోతిష్కుని సమాచారం మాకు చిక్కు ప్రశ్నగా ఉంది. ఆజ్యోతిష్యుడు ఏదో చిన్న అనారోగ్యం గురించే సూచించాడనే గ్రహించి, అంతా దాన్ని సరదాగా తీసుకున్నాం. అంతకుముందు ఇలాంటి సందర్భంలో కె.డి. సేత్నవ్యాసం "శ్రీఅరవిందుల నిష్క్రిమణం" అనే దాన్లోలాగే నవ్వుకున్నాం. దర్శనం ప్రారంభమైంది. చాలా పెద్ద జన సమూహం వారి ముందునించి నివేదనలతో కదిలింది. ఒక సమయంలో దర్శనం వాయిదా వేద్దామా అనికూడా అనుకున్నారు. కాని శిష్యులు, సందర్శకులు, ఎంతో ఆత్రంగా ఎదురుచూసేవారి హృదయాలు, అంతా నిరుత్సాహపడతారని కొంత అలసటకు, అసౌకర్యానికి గురికావలసినవచ్చినా, దాన్ని భరించారు. అంతా బాగా జరిగింది. ఆ నిశ్శబ్దం, ఆ నిశ్చలత్వం అంతా అలముకొన్నాయి. దిమదర్ మరియు ది మాస్టర్ సమక్షంలో గల వాతావరణం దివ్యానందమయం. రెండు గంటలతర్వాత ఆ జనంలో ఓ కబురు వ్యాపించింది. శ్రీఅరవిందులు అస్వస్థతగా ఉన్నారని. అదివిన్న జనం త్వరత్వరగా వారి ఆశీస్సులందుకున్నారు. వారి మనో నేత్రంలో "దిమదర్", "ది మాస్టర్" యొక్క శాశ్వత సాన్నిధ్యాన్ని దర్శించారు. తరువాత కలతపెట్టే, ఆ మాట ఎవరినోట వినపడలేదు. ఆ దర్శనం తరువాత వ్యాధి ముదిరిపోయినట్లు స్పష్టంగా గ్రహించాం. అడ్డంకిని తొలగించుకుని లక్షణాలు బయటపడ్డాయి. ఇంక మూత్రనాళం గురించి పక్కన పెట్టలేని స్థితి దగ్గరపడుతోంది. డా. సన్యాల్ని తంతిద్వారా పిలిపించారు.

అంతకుముందే అవసరమైనపుడు వెంటనే రమ్మని చెప్పివుండడంవల్ల అతడు వెంటనే వచ్చాడు.

ఆ పరికరం ఆ అవరోధాన్ని తొలగించి కొంత స్వస్థత చేకూర్చింది. మేం కొంత స్థిమితపడ్డాం. మా హృదయాలు తేలికపడ్డాయి. కాని మా సంతోషం ఎక్కువ సేపు నిలువలేదు. అలా లోపలికి పెట్టబడ్డ పరికరం తనతోపాటు తన నీడనుకూడా వెంటబెట్టుకొచ్చింది. అదే అంటువ్యాధి, జ్వరం. అలా సామాన్యంగా జరుగుతూనే ఉంటుంది. కాని మాలో బాధతో కూడిన ఒణుకు మొదలైంది. ఎంతో నమ్మకంతో ఉన్న డా. సన్యాల్ రాక మాకు ధైర్యాన్నిచ్చి నునువెచ్చని సూర్యకాంతి స్పర్శలా అనిపించింది. అతడు గతంలో శ్రీఅరవిందుల్ని చూసివెళ్ళాక జరిగినదంతా అతడికి వివరించాం. ఆ సామాన్యమైన చిన్న మబ్బు తునక లాంటి సమస్య నెమ్మదిగా, అనూహ్యంగా, పథకం వేసినట్టు పెరిగి వారి మొత్తం భౌతిక అస్తిత్వాన్ని లొంగదీసుకోవడంచూసి అతడు ఆశ్చర్యపోయాడు. అతడు తన్ని తాను ప్రశ్నించుకున్నాడు. శ్రీఅరవిందులశక్తి వంతమైన చర్యపైన ఆ ప్రతికూల శక్తుల ప్రభావం అంత ఎక్కువగా ఎలా పడింది? లేకపోతే అనారోగ్యం అంతగా పెరిగిపోవడం సంభవించదు. " ఒకసారి వారు బాగు చేసుకున్నారు. ఆ తరువాత ఏమైంది? ఆ వ్యాధిని నివారించడానికి వారేం చర్యలు తీసుకోలేదా. అందుకే అంతగా ముదిరిపోయిందా?" ఈ ప్రశ్నలకు తృప్తికరమైన సమాధానం లేదు. నా పరిశీలనలో మా ప్రధాన ఆసక్తి మానవజాతి యొక్క భవిష్య వైభవం దేవతల భాష, వారి ప్రతీకలు, వీటన్నింటి అధ్యయనంలో ఉండగా వారి అనారోగ్యం అదే సమయంలో నెమ్మదిగా ముదిరింది, అని అర్థం చేసుకొన్నాను. ఒక కారణం వారికి సమయం లేకపోవడం, రెండవది వారు పట్టించుకోకపోవడం. ఆ విషయం ఒక మర్మంగానే ఉండిపోయింది. ఆ వ్యాధి మరింత ఉధృతం అవుతూండగా వారు పట్టించుకొనని కారణాలు మనకి తెలియవు. "సావిత్రి" పూర్తయ్యేవరకు అదే పద్ధతి కొనసాగింది. ఆ తరువాత వారు వారి పని నంతా ఆపుచేసి, ఆ వ్యాధిమీద అదుపును వదిలేసారు. ఈ స్థితి తరువాత ఆ వ్యాధి ముదిరిపోవడానికి పైన చెప్పిన కారణమే సరి అయినదిగా కనిపిస్తుంది. ఏది ఏమైనా డా. సన్యాల్ చివరికి అంతా తగ్గిపోతుందన్న ఆశతో అన్నాడు. మేం అదరకుండా దానికోసం ఎదురుచూస్తున్నాం. మేం అప్రమత్తంగా ఉన్నాం. కాని శ్రీఅరవిందులు పూర్తిగా వారి పరిసరాలనుంచి అంతర్ముఖులయ్యారు.

అవరోధం నుంచి విడుదల వారి చివరి దశను దగ్గరచేసింది. శ్రీఅరవిందులు గాఢంగా అంతర్ముఖులవ్వడం వారు ఏ ప్రయోజనాన్ని ఆశించి చేసినా, అది వారి శరీరబాధలపై శ్రద్ధపెట్టడం కన్న ముఖ్యమైనదిగా భావించారనిపిస్తోంది. వారు తమ శరీరపరమైన క్రియ, ప్రతి క్రియలను వదిలేసి, ప్రపంచ ప్రయోజనాన్ని ఆశించే అతి గూఢమైన సాధనలో నిమగ్నమయ్యారు. వారికి ఆధారమైన వారి శరీరం వారి సాధనకు బాగానే ఉపకరించింది. దిమదర్ చెప్పినట్లుగా వారి శరీరం మనకోసం కష్టపడింది సహించింది, పనిచేసింది, సాధించింది. ఇప్పుడు దైవసమానమైన వారి కదలికలకి ఆ శరీరమే ఆటంకమైనప్పుడు, వారు దానిని ఎందుకు మార్చకూడదు?

వారి కార్యసాధనలోని తీవ్ర ఇచ్ఛకు రగిలే ఉత్సాహానికి శరీరఅస్వస్థత అడ్డు రాకుండా చూసుకున్నారు. అయితే వారు అనుకున్నది సాధించాక వారి మరింత ఉన్నతమైన రహస్య ప్రయోజనాలకు, తన శరీరం అవరోధంగా ఉండడానికి అంగీకరించలేదు. వారి తీవ్రమైన శరీర అస్వస్థతనుకూడా తన కార్యసాధనకు ఉపయోగించుకున్నారు. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా ఆ పరిస్థితులకు లొంగిపోవడం వారి స్వభావం కాదు. వారు ఒక రంగంలో ఓడిపోయినా మరోరంగంలో ఆ లోటును భర్తీ చేసుకొనేవారు. వారు చేయబోయే పనికి ఫలితం ఓటమని, వైఫల్యమని ముందే తెలిసినా, చివరివరకూ ఆ ప్రయత్నాన్ని కొనసాగించేవారు. "నా ప్రణాళిక విఫలమౌతుందని ముందే తెలిసినా చివరి క్షణం దాకా నేను పనిచేస్తూనే ఉంటాను." అని చెప్పారు.

'నిష్కామకర్మ' వారికి ఆదర్శం. దీనికి ఒక ఆసక్తికరమైన ఉదాహరణగా ఇప్పుడు చరిత్రగా మిగిలిపోయిన క్రిప్స్ రాయబారాన్ని చెప్పుకోవచ్చు. క్రిప్స్ ఇండియా వచ్చినప్పుడు శ్రీఅరవిందులు తమ మార్గం నుండి ప్రక్కకు జరిగి అప్పటి ముఖ్య నాయకులందరిని ఆ ప్రతిపాదనను అంగీకరించమని కోరడమేగాకుండా తన శిష్యుడ్ని దూతగా ఢిల్లీ పంపారు. ఆ శిష్యుడు వెళ్ళాక మాతో శ్రీఅరవిందులు, దానివల్ల సత్ఫలితం ఏమీ ఉండబోదని దౌత్యం విఫలమౌతుందని చెప్పారు. అప్పుడు మేం వారిని "మీ రెందుకంత శ్రమ తీసుకున్నారు?" అని అడిగాం. వారు నవ్వుతూనే "కొంచెం 'నిష్కామకర్మ' చేశాను" అన్నారు. బాహ్యాంతరాలలో వారి జీవితం అలా వుండేది. ప్రతికూలశక్తులు వారి అనూహ్యయెత్తుగడలకు ఎల్లప్పుడూ ఆశ్చర్యపోతూ ఉండేవి. దివ్యరాజనీతిజ్ఞుని అత్యంత ఉన్నతమైన ప్రణాళిక, ఏ

పరమోత్కృష్టమైన విషయాన్ని సాధించనున్నదో చూడాల్సిఉంది. అంధకారం ముసుగులోనున్న మహా ఆకారం సమీపిస్తోందన్న ఎరుక వారికి ఉంది. ఒక పోరాటాన్ని ఒక బాధాపూరిత సంఘర్షణని గ్రహించి, మామూలుగా వారు జీవితంలో ఆచరించే విధానాన్నే అనుసరించారు. జరగబోయే దానికి ముందే సిద్ధంగా ఉండేవారు. వారు ఎప్పుడూ వేసే ప్రతి అడుగునూ సంపూర్ణ భవిష్యజ్ఞానంతో దివ్యశక్తితో వేసేవారు. అది మనకు ఆ సందర్భంలో అర్థం అయ్యేదికాదు. ఇప్పుడు మనం వారి మార్మిక పదాలకి, సామాన్య సంభాషణలకి అర్థాన్ని గ్రహించగలుగుతున్నాం. చాలామంది వారి నిర్యాణానికి ముందు చేయవలసిన కార్యాన్ని గురించి, సాధన మొదలగువాటిగురించి ఏదైనా సందేశంకాని, ఏమైనా సూచనలు కాని, ఇచ్చారా అని అడిగేవారు. దానికి సమాధానం "అవును", "కాదు" అని చెప్పవచ్చు. "కాదు" ఎందుకంటే వారు అంతర్ముఖులయ్యాక ఏ పనినీ చేపట్టలేదు, ఏ మాట ఉచ్ఛరించలేదు, ఒక్క అస్వస్థతగురించిన సందర్భంలో తప్ప. 'అవును' ఎందుకంటే వారు ఆ స్థితిలోకి వెళ్ళక ముందు నేను చెప్పినట్లుగా పూర్తి చేసిన కార్యం "సావిత్రి." "సావిత్రి" పసిడిపత్రం మీద మనకు పునరుక్తాలుగా కన్పించే ఆ చరణాలే వారి అంతిమ ఆమోదముద్ర, చేవ్రాలు. పునరుత్తాలుగా మనకు కనిపించిన అవే వారి యోగరహస్యాన్ని విప్పి చెప్పిన ఉజ్జ్వల మైన దివ్యజ్ఞానప్రకటన చరణాలు: "దిమదర్" కు సమర్పణ. ఆవాక్యాలలోని భవిష్యవాణిని మనం చదువుదాం, అప్పుడు మనకి వాటి అర్థం స్ఫటికంవలె స్పష్టంగా గోచరిస్తుంది.

తన, ప్రపంచపు దుర్విధి ప్రమాదకరపుటంచున
ఆమె ఆ పతనం అంచున నిలిచి
తన వంటరియెడదపై ప్రపంచభవిష్యత్తును భరిస్తూ,
ఏకాకియైపోయిన ఒక్క హృదయంలో మానవ ఆశను భరిస్తూ
గెలుపుకో, ఓటమికో ఒక చిట్టచివరి ప్రమాదపుటంచున
నిస్సహాయంగా ఆమె నిలచే రోజొకటి రావచ్చు.

*

ప్రపంచ విధిని నిర్దేశించే ఆ నిర్ణయాత్మక ఘడియలో
ఒంటరిగా, తనను కోల్పోయి ఆ మహత్తర నిశ్చలనీరవతలో

*

ఆమె ఒంటరిగానే గెలవాలి లేదా ఒంటరిగానే రాలిపోవాలి

*

స్వర్గానికి మొరపెట్టుకోకు, ఎందుకంటే రక్షించగలది ఆమె ఒక్కతే
తనను, ఈ ప్రపంచాన్ని రక్షించగలిగేది.... ఆమె మాత్రమే.

'బుక్ ఆఫ్ డెత్' భాగాన్ని పూర్తి చేయడానికి వారు త్వరపడలేదు. వారి ప్రధాన కార్యం పూర్తి కావడంవల్ల, ముగింపు కొచ్చే సరికి వారి పెదవులపై తృప్తి తోకూడిన దరహాసం మెరిసింది. ఏది అత్యంత ప్రధానమైనదో ముందుగా చెప్పడం అయిపోయింది. ఏది ప్రధానంకాదో దాన్ని గురించి సావకాశంగా చెప్పారు. "దాని విషయం తరువాత చూద్దాం" అన్న దాని అర్థం ఏమిటో వారికి నిజంగా బాగా తెలుసు. ఆ బృహత్తరమైన సందేశం ఇచ్చి నెమ్మదిగా వారిచేతన ఆంతరం వైపు జారిపోయింది. వారు అధికాధికంగా అంతరంగంలో మునిగిపోయారు. వైద్యనిపుణులు దానినే యురేమిక్ కోమా అని అంటారు. డా.సన్యాల్ మాటల్లో "ఆ కోమాలోఉన్న వ్యక్తి ప్రతి రెండుగంటలకు ఒకసారి ఏదైనా తాగడానికి ఇమ్మనో, టైం యెంత అయిందని అడగడమో చేసారంటె అది ఎంతో వింత విషయమని అర్థం, నా వైద్య పరమైన అనుభవంలో ఇలాంటిది ఎప్పుడూ చూడలేదు."

అది ఏ విధమైనదైనా, మా సమస్య మరింత జటిలమైంది. మేం పూర్తిగా వారి శక్తిమీద ఆధారపడ్డాం కాని ఆ ఫలితం, మమ్మల్ని ఉత్సాహపరచలేదు. ఎంత ఖరీదైన మందులిచ్చినా, వారి ఆధ్యాత్మికశక్తి సహాయం లేనిదే వాటి ప్రభావం ఎలా ఉంటుంది ? మనం మానవులం కాబట్టి సహజంగా మనకి అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగిస్తాం. మంచివైనా, చెడ్డవైనా మన అవసరాలకి వాటిమీదే ఆధారపడతాం. ఇప్పుడు మా ముందున్న ప్రశ్న, ఒక అర్థ శతాబ్దంగా ఏమందులూ వాడని వ్యక్తికి ఏవిధంగా అధిక మోతాదులో శక్తివంతమైన మందులు ఇవ్వగలమా అన్నది. కోమలమైన, తేజోమయమైన, పవిత్రమైన దేహంగల శ్రీఅరవిందుల్ని దగ్గరగా చూసినవారు, ఈ దైవశిశువును ఎవరూ మర్చిపోలేరు. వారు వ్రాయడానికి వ్రాతబల్ల ముందు కూర్చున్నప్పుడు, వారి చక్కటి చేతులూ పొడవైన మృదువైన వ్రేళ్ళలో మొరటు మానవ కండరాలకు సంబంధించినదేమీ ఉన్నట్లుండేదిగాదు. నిజం చెప్పాలంటే ఈ ప్రక్కనుంచి అవతలిప్రక్కకు చూపుపోనిచ్చేటట్లుండే ధవళపార దర్శక వెలుగుతో, ఎక్స్ కిరణపు వెలుగుతో నిండివున్నట్లు కనిపించేది.

వారు కూర్చొని వ్రాస్తున్నప్పుడు లేదా విశ్రాంతితీసుకొంటున్నప్పుడు అర్థ నగ్న శరీరంతో తలవెనుక రెండుచేతులుపెట్టుకొని, పెదవులు మెలకువగల స్వప్నంలో హసిస్తున్నట్లున్న స్థితిలో జగజ్జనని వడిలో విశ్రమిస్తూన్నట్లున్న వారి ప్రకాశమయ ముఖారవిందాన్ని నేనెంత తరచుగా దర్శించుకొని ఆనందించేవాడినో! వారి శరీరం లోని ప్రతిభాగమూ కూడా మానవరూపంలోఉన్న దైవాన్ని తలపిస్తుంది. అలాంటి అసాధారణవ్యక్తిని సామాన్యమానవునిలా ఎలా చూడగలం? అలా చూడటం వారి పవిత్రతను అవమానపరచడమేకదా. మానవుల అవసరాలకి ఏ ధర్మమూ తెలియదు. వ్యక్తిని గౌరవించదు. మా అజ్ఞానాన్ని సంతృప్తి పరచడానికి, అంతకుముందు వారు ఉదారంగా అంగీకరించడంవల్ల మేం మా పరికరాలతోవారిని బాధకు గురిచేయవలసివచ్చింది. మూత్రనాళికవల్ల ఏ ఉపయోగం ఉండదని వారు నొక్కి చెప్పారు. వారి మాటల అంతరార్థం తెలియక అలవాటు ప్రకారం మాకు తెలిసిన నమ్మకమున్న వైద్యవిదానాలను వారిపై బలవంతంగా ప్రయోగించాం. వారి అనారోగ్యం బాగా ముదిరిపోతున్న సందర్భంలో వారి ఆధ్యాత్మిక శక్తిని ఉపయోగించమని చాలాసార్లు అడిగాం. మా అనుభవాన్ని బట్టి నేర్చుకున్నదాన్ని బట్టీ ప్రతి అస్వస్థత వెనుక ఇతరమైన అన్నింటివెనుకలాగానే అనుకూల, ప్రతికూల శక్తులుంటాయని తెలియటంవల్ల ఆరెంటి శక్తుల సరియైన అమరిక, గెలుపుకి, సాధనం. తెలిసో తెలియకో ఆ రెండుశక్తులను సమయానుకూలంగా ఉపయోగించుకొనగలిగిన వాళ్ళు జీవితంలో విజయాన్ని సాధించగలరు. లోతుగా వ్యాపించిన ఆ అస్వస్థత యొక్క పైపైబాధలు ఉపశమింపజేయడానికి మాత్రమే మేం చేసే వైద్యం ఉపయోగ పడుతుంది. వారి దివ్యక్రియాశక్తి సాయంలేకుండా ఏదీ సాధ్యంకాదు. మేం వారిని ప్రశ్నించినప్పుడల్లా , సందిగ్ధత కలిగించే నిశ్శబ్దం మాత్రమే సమాధానంగా దొరికేది. ఈ అనారోగ్యంపట్ల వారు ఉదాసీనంగా ఉన్నారని అనుకోడానికి మా కేమీ కారణం కనిపించలేదు. లేదా తన స్వాస్థ్యంకన్నా నేటి దశలో మానవజాతికి ఎంతో మహనీయ మైన విశిష్టతగల పరిష్కారాన్ని సాధించే తీవ్రాతి తీవ్రమైన సంఘర్షణ లో వారు తలమున్కలైనట్లు నమ్మబడే కారణమేదీ మాకు కన్పించలేదు. వారి ఆరోగ్యం మరింత క్షీణిస్తుంటే మా విద్యుక్తధర్మం, మా బాధ్యత గుర్తుచేసింది. కంగారుపడు తున్నమాకు, అనారోగ్యంలో కనిపించే ప్రమాదకరమైన లక్షణాలు ఒత్తిడి కలిగి స్తున్నాయి. అందువల్ల మేం చేయగలిగిందల్లా చేశాం. దైవాజ్ఞ వేరుగా ఉంది.

చిట్టచివరికి డిశంబరు 1,2 తేదీలలో పాఠశాల వార్షికోత్సవం వచ్చింది. నాటకాలు మరియు క్రీడావిన్యాసాలతో ఆశ్రమమంతా ఆ వార్షికోత్సవహడావుడిలో దృష్టిని కేంద్రీకరించి ఉండగా, ఒక మహత్తర విషాదనాటకం శ్రీఅరవిందుల గదిలో విధిచేతన నడుపబడుతోందని ఏ ఒక్కరికీ అనుమానం రాలేదు. శిష్యులనుంచి వారి అనారోగ్యవిషయం దూరంగా ఉంచబడింది. ఆ అస్వస్థతయొక్క స్వభావాన్ని బట్టి కూడ రహస్యంగా ఉంచబడింది. ఆ వార్షికోత్సవం విజయవంతంగా ముగిసింది గనుక తెరతొలగించబడింది. ఈ రోజువరకు ఎగసిపడే వరద ఉధృతిని బుద్ధిపూర్వకంగా కట్టడిచేసినట్లు ఇప్పుడు కట్టలు త్రెంచుకొని వదిలివేసినట్లు వ్యాధి లక్షణాలన్నీ ప్రమాదకరమైన స్థితిలో బయటపడ్డాయి. ఈ భావాలన్నింటినీ బలపరుస్తూ, వారు 2వతేదీ రాత్రి వార్షికోత్సవం విజయవంతంగా ముగిసిందని విని నవ్వుతూ, "ఆహా! అది ముగిసిందీ" అనిఅనడం, వారు అంతవరకు అస్వస్థతని అణచిఉంచారని తెలుస్తోంది. అంతదాకా దూరంగా ఉంచిన ఆ ప్రతికూలశక్తిని వారు తనపై క్రోధంతో దాడిచేయనిచ్చి, భౌతిక అస్తిత్వం తో ఉన్న చివరి బంధాన్ని త్యజించి శ్రీఅరవిందులు అంతరాంతరాల్లోనికి మునకవేసారు.

డిశంబరు 4 సువర్ణాక్షరాలతో లిఖించదగిన మరువలేని రోజు. అప్పటివరకు అంతర్ముఖులైన శ్రీఅరవిందులు, కూర్చోవాలన్న కోరికను వ్యక్తపరిచారు. మేం వద్దంటున్నా వారు బలవంతపెట్టారు. కొంచెం సేపు తరువాత మమ్మల్ని భయపెట్టిన ఆ వ్యాధి లక్షణాలు ఏదో ఇంద్రజాలం చేసినట్లు ఒక్కసారిగా మాయమయ్యాయి. వారు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా కనపడ్డం గమనించాం. తరువాత కుర్చీలో కూర్చొన్నారు. మేం ఆనందంతో, ఆశ్చర్యంతో ఒకరినొకరు చూసుకుని చివరకు మా ప్రార్థనలు ఫలించాయి అనుకున్నాం. ఆరాధించే మా నిశ్శబ్ద హృదయంలో అదే భావం పొంగిపొర్లింది. అది నమ్మశక్యంగాలేక "మీ అస్వస్థత తగ్గించుకుందుకు మీ శక్తిని ఉపయోగించటంలేదా?" అని తిరిగి ప్రశ్నించడానికి సాహసించాం. "లేదు" అన్నది విభ్రాంతిపరచిన వారి సమాధానం. మా చెవుల్ని మేం నమ్మలేక, అపనమ్మ కాన్ని ధృవపరచుకుందుకు మళ్ళీ అడిగాం. ఈ సారి వచ్చిన సమాధానం సూటిగా పదునుగా వచ్చింది. అప్పుడు మేం ధైర్యంగా మా అసలు ప్రశ్నని వారిముందుచాం. "ఎందుకు? మీరు మీశక్తిని ఉపయోగించకపోతే ఆ అస్వస్థత ఎలా నయమౌతుంది.?" అప్పుడు వారు చాలా మామూలుగా చెప్పిన మార్మికసమాధానం "వివరించలేను,

మీరు అర్థం చేసుకోలేరు" అని

ఇక్కడ చివరికి ఆ మర్మాన్ని విప్పి చెప్పే సాధనం దొరికింది. అందువల్ల ఆ అనారోగ్యం ఒక్కొక్క మెట్టుగా ఎక్కువైంది. ఆ విధంగానే మూడు స్థితుల్లో తగ్గుముఖం పట్టింది. "సావిత్రి" పూర్తవడం, దర్శన దినం, పాఠశాల వార్షికోత్సవం. ఈ మూడు స్థితుల్లోను మరింత గాఢంగా అంతర్ముఖులయ్యారు. ఒక్కసారిగా ఆ చివరి స్థితుల్లో "దిమదర్" వ్యక్తం చేసిన మాటలు, "నేనక్కడ ఉన్నప్పుడు వారు అతిమానస ప్రకాశాన్ని క్రిందికి లాగుతూండడం చూశాను." ఈ వాంగ్మూలం శ్రీఅరవిందులు ఏ కార్యంలో నిమగ్నమై ఉన్నారో అన్నది స్పష్టంగా చూపిస్తోంది. వారి దృష్టిని ఏకాగ్రతని మరోవైపు అంటేవారు అతి ముఖ్యమని భావించిన విషయాలవైపు మళ్ళించారు. అవి వారి శరీర బాధలకన్న ముఖ్యమని తలచారు. మాకు దాన్ని గ్రహించగల దృష్టిగాని, అవగాహన చేసుకోగలశక్తిగాని లేదు. అందువల్ల మేం ఆ ప్రకాశ అవరోహణ మా కోరిక తీరుస్తుందని, ఆశ ఫలిస్తుందని ఊహించాం. పొడిగా వారిచ్చిన జవాబు ఆ చివరి ఆశను కూడా దూరంచేసింది., కాని ఒక్కసారిగా వారిలో ఆ మార్పు మళ్ళీ మాలో ఆశను రేపింది. భారాన్ని వహించగల అస్పష్టదైవం లాంటి ఆశ ఆ సమయంలో మాకు చేయూతగా నిలిచింది. ఆ కానరాని సీమలలోకి సూర్యుడు అస్తమించిన చాలాకాలం తరువాత కాని ఈ అద్భుత సంఘటనలు, వాటి అంతరార్థాన్ని, ఆ సత్యాన్ని మాకు వెల్లడించలేదు.

ఓ గంటతరువాత వారు మళ్ళీ వెనక్కి వచ్చి, వారి పడక మీద పడుకున్నారు. దానితోపాటు వారిలోని ఆ లక్షణాలన్నీ తిరిగి మరింత ప్రతీకారంతో తిరగబడ్డాయి. ఆ స్వల్ప విశ్రాంతి వారి కార్యం సఫలం కావడానికి ముందుగానే తెరవేయ వేగిర పడుతున్న మహాఛాయతో తలపడ సిద్ధంకావడానికి తగిన సమయం ఇచ్చింది. విధి నిర్ణయించిన ఆ ఘడియకు ఓ అరగంటముందు ఒక్కసారి కొంచెం మంచినీరు త్రాగారు. మా అందరినీ ఒక్కసారి వారి ఉదారమైన ప్రేమపూరిత దృష్టితో, మా సేవను గుర్తించిన ఔదార్యంతో మమ్మల్ని చూసి, చివరిసారిగా ఆ అనంతంలోకి అదృశ్యమయ్యారు. అప్పటిక్కూడా చిన్న అనుమానం రాలేదు. ఇదే "సత్యవాన్ మరణించవలసిన రోజు" అని (సావిత్రి)

తెల్లవారుతూనే ఆ వార్త అంతటా వ్యాపించింది. శిష్యుల పరిస్థితిని వర్ణించడం కంటె, ఊహించుకోవడమే మంచిది. ఆ నిశ్శబ్దనిశీధిలో శిష్యులు మెల్లగా ఒక్కొక్కరు

ఆ స్వర్గపు మెట్లెక్కి, అంతవరకు ఎవ్వరూ చూడని దృశ్యాన్ని చూశారు. వారు చూసినది మృత్యువును కాదు, పునరుజ్జీవననాన్నికాదు, నిర్వాణస్థితిలోకి వెళ్ళడమూకాదు, ఒకమహత్తర విశ్రాంతి నొందుతున్న స్థితిని, సిద్ధిపొందిన శాంతిని, శక్తి , ప్రత్యంగమూ, ప్రకాశం, సౌందర్యాలతో తొణికిసలాడే తేజోవంతమైన మృత్యువు, ఆ రాజాధి రాజు యొక్క శరీరంలో మృత్యువు, అమృతత్వాన్ని పొందినట్లున్నస్థితి. పరమసత్యం, స్పష్టంగా, పదార్థపు గీటురాయిగా మారింది. ఇప్పుడది ఒక శరీరమెంత మాత్రం కాదు, సగంమూసి, సగం చూపిస్తున్న బంగారు మూత.అంతర్ దృష్టి ఉన్నవాళ్ళు ఆ పరమసత్యాన్ని సాక్షాత్కరించు కోగలిగారు. అంతర్ శ్రవణం చేయగలిగినవాళ్ళు వారి నిశ్శబ్ద హృదయగుహలో వారి హృదయాన్ని చేధిస్తూ వచ్చే "నేనిక్కడే నేనిక్కడే ఉన్నాను" అన్న పొలికేక వినగలరు.

ఆ జాగృత చైతన్యంలో మన గురుదేవులు నిర్దేశించిన పరాలక్ష్యం వైపు వారు తుది శ్వాసవరకు దేనికోసం శ్రమించారో, ఆ పరాలక్ష్యం చేరేవరకు శ్రమిస్తూనేవుంటానని వాగ్దానం చేశారో, ఆ లక్ష్యం వైపు సాగుతున్నాం. సర్వోత్కృష్ట సృష్టికర్త్రిణి, ఆ లక్ష్యాన్ని సాక్షాత్కరింపచేసుకొన్న "దిమదర్" మాకు దివ్యమార్గదర్శి, మా భగవతి. వారి తాంత్రిక ఆధ్యాత్మిక అక్షయసిద్ధులతో సుసంపన్నం చేయబడిన, అవలీలగా ఆమెలోనికి ప్రసరించిన, అతిమానస వెలుగుతో భవిష్యమానవ నమూనాగా వారు దర్శించిన మూసగా, ఆకారంగా మనలను తీర్చిదిద్దుతున్నారు. ఈ మహత్తర దివ్యసంఘటన తరువాత ఆశ్రమం సందర్శించిన వారందరి యెడదలో విజయం సాధించాలనే సంకల్పాన్ని వారి త్యాగం పాదుకొల్పి ప్రభావితం చేసింది. మన అంతరాత్మలో వారి సమాధినుంచి అసంఖ్యాకమైన జ్వాలలు పైకి ఎగసిపోతూ, మన అంతరాత్మలో, పునః శక్తివంతంచేసే అగ్నిలో జ్వలిస్తున్నాము. అదే సమయంలో వారి దివ్యసన్నిధి దివ్యజననిని ఆవరిస్తూ, ఆమెలో లీనమౌతూ ఆమెలో అస్తిత్వంనుండి దేహంనుండి వాతావరణ మంతట్లోనూ విస్తరిస్తోంది.

ఎవరైనా వారి ఉనికిని దర్శించవచ్చు. వారి అడుగుల సవ్వడివినవచ్చు, వారి లయబద్ధమైన స్వరం వినవచ్చు, ఎప్పుడూ అప్రమత్తంగాఉండే, భౌతిక శరీర పరిమితులు లేని శ్రీవారిని దర్శించవచ్చు. ఏదో ఒకరోజు ఆ త్యాగం సంపూర్ణ ఫలితాన్నిస్తుంది. వారు "సావిత్రి" లో దర్శించినది యధార్థం కాగలదు. మాస్టర్ మరియు దిమదర్ యొక్క ఆంతర జీవన గాథలు గాక మరేమిటి "సావిత్రి?"

వారు ఆ గొప్ప కావ్యంలో దేన్నిచిత్రీకరియారో దానినే ప్రపంచ రంగస్థలంపై మక్కీకి మక్కీగా ప్రదర్శించారు. అద్భుతమైన ఆ మొట్టమొదటి భాగం పూర్తయింది. తెరపడింది. ఇప్పుడా తరువాయిభాగం తెరవెనుక జరుగుతోంది. ఆ చివరి విశిష్ట మహాప్రాతికూల్యతతో మహాపోరాటం ఆగలేదు. పైకి ఓడిపోయినట్లుకన్పిస్తూ యుద్ధరంగంమీద ముగిసినప్పటికీ గుహ్య భూమికల్లో భయంకరంగా సాగుతోంది. ఆ ద్వంద్వయుద్ధం పూర్తయ్యాక ఆ తెరపైకి లేస్తుంది. అప్పుడు "బుక్ ఆఫ్‌డెత్" యొక్క మధురగానం వినగలం, ఆ "ఉపసంహారం" పృథ్వీరంగస్థలం మీద వాస్తవ రూపంలో ఆవిష్కరించబడ్డం చూస్తాం. ప్రపంచమంతా ఉద్విగ్నపూరిత జయజయ ధ్వానాలతో ధ్వనిస్తుంది. "నేనిక్కడే ,నేనిక్కడే ఉన్నాను." అని.

అనువాదం: శ్రీమతి డి. సత్యవాణి

శ్రీఅరవిందులు పాతమతములతోగాని, పాతమార్గములతోగాని పోటీగా మరొక మతమును స్థాపించుటకు లేక ప్రబోధము చేయుటకు ఈ భూమి మీదకరుదెంచలేదు.

... కొత్త జీవితమును నాటి, తప్పనిసరిగా ఆవిష్కరింపనున్న భవిషత్తుకు బంగారుబాటలు నిర్మించుటయే వారి అవతారోద్దేశము.

శ్రీమాత

*

"సత్యమును అన్వేషించుటకై భూలోకమును వీడిపోనక్కరలేదు. ఆత్మను దర్శించుటకై జీవితమును త్యజించనవసరములేదు. భగవంతునితో సంబంధ బాంధవ్యములను పొందుటకై ప్రపంచమును విసర్జించనవసరమూలేదు. మూఢాచారములను నమ్ముకోనవసమూలేదు. ఆయన సర్వే సర్వత్రా ఉండికూడా మనకు కనపడదు. ఎందుకంటే మనమాయనను కనుగొనుటకై ప్రయత్నము చేస్తే గదా!" మనకీ విషయము చెప్పేందుకే శ్రీఅరవిందులు అవతరించారు.

శ్రీమాత